teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 76 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 7 జూలై 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావు నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



హైదరాబాద్, జూలై 06 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీలో చేరిన కె.కేశవరావుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక పదవిని కట్టబెట్టింది. ఆయనను కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజా వ్యవహారాల సలహాదారుగా కేశవరావు కొనసాగుతారు. కేశవరావుకు కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కేకే గురువారం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధంకడ్‌తో కలిసి ఆయన తన రాజీనామా లేఖను

మిగతా 2 లో



# వానలే.. వానలు..

### రాగల ఐదురోజులపాటు రాష్ట్రంలో వర్షాలు

### హెచ్చరించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

### ఆయా జిల్లాలకు వాతావరణ అధికారులు ఎల్లో అలెర్ట్‌ను జారీ

తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణ విభాగం అధికారులు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశారు.



తెలంగాణ బ్యూరో, జూలై 06 (తీన్మార్ న్యూస్): శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,

మిగతా 2 లో





## టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వ వెసులుబాటు

ఏడాదికి 2సార్లు టెట్ నిర్వహణకు నిర్ణయం

ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ

.. వివరాలు 2లో



## జీహెచ్ఎంసీ సమావేశంలో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల ఘర్షణ

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రియాక్ట్

.. వివరాలు 2లో



## జూలై 22 నుంచి ప్రారంభంకానున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలు

ఏడోసారి బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రిగా సీతారామన్

.. వివరాలు 2లో

# విభజన అంశాలపై లోతుగా చర్చ

## ముగిసిన తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ



దాదాపు రెండు గంటల పాటు సమావేశం


ఐదు గ్రామాలను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్

స్థిరాస్తులు ఏపీకి ఇవ్వడానికి నిరాకరించినట్లు సమాచారం

తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాల సీఎం భేటీ ముగిసింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలతో పాటు ఇరు రాష్ట్రాల నుంచి ముగ్గురు చొప్పున మంత్రులు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్, జూలై 06 (తీన్మార్ న్యూస్): సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. సమావేశం 1.45 నిమిషాల పాటు సాగింది. అయితే ముందుగా ఒకరినొకరు ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా శాలువాలతో సత్కరించుకున్నారు. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుకు కాళోజీ-

మిగతా 2 లో



## రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇండ్ల కన్నా

# కనెక్షన్లే ఎక్కువ

### పాత బోర్ల నీటినీ భగీరథ ఖాతాలోనే వేసిన్రు

### పాతబావులు, బోర్ల మోటార్లకు ఒక్కో జిల్లాలో నెలనెలా 2 కోట్ల దాకా బిల్లులు

### రాష్ట్ర ప్రభుత్వ క్షేత్రస్థాయి సర్వేలో తేలిన నిజాలు

రాష్ట్రంలో మిషన్ భగీరథ కింద వందకు వంద శాతం ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చామని, ప్రతి ఇంటికీ భగీరథ నీళ్లు అందుతున్నాయని అప్పట్లో కేంద్రానికి ఇచ్చిన నివేదికలు, బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు చెప్పుకున్న గొప్పలన్నీ ఇప్పుడు తప్పులుగా తేలుతున్నాయి.

తెలంగాణ బ్యూరో, జూలై 06 (తీన్మార్ న్యూస్): ఇంట్లోకి వచ్చే నల్లా నీళ్లన్నీ మిషన్ భగీరథ నీళ్లు కావని బావులు, బోర్ల నుంచి పంపింగ్ అవుతున్న నీళ్లను కూడా భగీరథ ఖాతాలో కలిపేశారనే సంగతి మోటార్ల కరెంట్ బిల్లులు చెప్తున్నాయి. కొన్ని జిల్లాల్లో అయి-ంతే ఇండ్ల కన్నా సర్కార్ చెప్పిన నల్లా కనెక్షన్ల సంఖ్యే ఎక్కువగా ఉన్నట్టు ఇటీవల క్షేత్ర స్థాయిలో

మిగతా 2 లో

# ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

### పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవకాశం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క



హైదరాబాద్, జులై 06 (తీన్మార్ న్యూస్): గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ

మిగతా 2 లో




## తెలంగాణ సాంప్రదాయా ఉత్సవాలను దేశ వ్యాప్తంగా నిలిచేలా నిర్వహించాలి

### సీఎం ఆదేశించారని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, జులై 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తేదీ శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి

మిగతా 2 లో

### 4లైన్ల కాస్త 12 లైన్లుగా విస్తరించబోతున్న రహదారి



హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య విస్తరణకు కేంద్రం నిర్ణయం

2



## రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలం

### కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శలు

హైదరాబాద్, జూలై 06 (తీన్మార్ న్యూస్): రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కే. కేశవరావుతో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించిందని మరి బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను

మిగతా 2 లో

# విభజన అంశాలపై లోతుగా చర్చ

మొదటి పేజీ తరువాయి

నాగొడవ పుస్తకాన్ని బహుకరించారు రేవంత్ రెడ్డి. అయితే ప్రజాభవన్‌లో కొనసాగిన ఈ భేటీలో విభజన సమస్యలను చర్చించారు. విభజన అంశాలపై లోతుగా చర్చ జరిగింది. అయితే ఐదు గ్రామాలను ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేసింది. విద్యుత్ బకాయిలపై ఏపీ ప్రస్తావించగా బకాయిలు చెల్లించేది లేదన్న తెలంగాణ వెల్లడించింది. ఏపీ ప్రభుత్వమే విద్యుత్ బకాయి పడ్డారని తెలంగాణ తెలిపింది. విద్యుత్ బకాయి లెక్కలు సీఎంల ముందుంచారు ఇరు రాష్ట్రాల అధికారులు. ఇకపోతే విభజన చట్టంలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించిన ముఖ్యమంత్రులు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు ఏపీకి ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే హైదరాబాద్‌లో ఉన్నస్థిరాస్తులు మొత్తం తెలంగాణకు చెందుతాయని చెప్పిన రేవంత్ స్థిరాస్తులు ఏపీకి ఇవ్వడానికి నిరాకరించినట్లు పేర్కొన్నారు. ఐదు గ్రామాల వ్యవహారంపై కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక చివరగా విభజన సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలు వేయాలని నిర్ణయం తీసుకున్నారు ఇరు రాష్ట్రాల సీఎంలు. మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయనున్నట్లు.. మంత్రులు కమిటీలో తెలంగాణ నుంచి పొన్నం, శ్రీధర్‌బాబు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## డ్రగ్స్ నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు

**డ్రగ్స్‌ను కట్టడి చేయుటకు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కేఏబి ఆదేశాలు**



హైదరాబాద్, జూలై 06 (తీన్మార్ న్యూస్): డ్రగ్స్‌ను నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని, ఈ మేరకు ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలు సమర్థవంతంగా పని చేసి డ్రగ్స్‌ను కట్టడి చేయాలని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కేఏబి శాస్త్రీ ఆదేశించారు. అబ్కారీ భవన్ సమావేశ మందిరంలో శనివారం హైదారాబాద్ డివిజన్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. డ్రగ్స్‌పై ఈ మధ్యకాలంలో ఎన్ని కేసులు నమోదు అయ్యాయి.. ఎంత మందిని అరెస్టు చేశారనే విషయంపై చర్చించారు. ప్రధానంగా ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్తచట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని, నిందితులకు శిక్ష పడేవిధాంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరో పక్క డ్రగ్స్ రవాణా, అమ్మకాలు, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని, సమాచారం ఇవ్వడానికి అవసరమైన సోర్స్‌ను పెంచుకోవడానికి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. మరోపక్క పెట్రోలింగ్ పెంచి డ్రగ్స్‌ను అరికట్టడంపై దృష్టి సారించాలన్నారు. అనుమతి లేని స్థలాల్లో మద్యం సేవించడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రాంతాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతి పొందిన ఈవెంట్లలో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్‌తోపాటు సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## వానలే వానలు..




మొదటి పేజీ తరువాయి

మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో వానలుపడే సూచనలున్నాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇక గడిచిన 24గంటల్లో ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, సంగారెడ్డి, హైదరాబాద్ పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాపాతం నమోదైంది.

## టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు ప్రభుత్వ వెసులుబాటు

తెలంగాణ బ్యూరో, జులై 06 (తీన్మార్ న్యూస్): టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఇక నుంచి ఏడాదికి రెండు సార్లు టెట్ (టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్) నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ నెలలో ఒకసారి, డిసెంబర్ నెలలో మరోసారి టెట్ నిర్వహించనున్నారు. ఇక ఒక అభ్యర్థి ఎన్నిసార్లైనా టెట్ రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే టెట్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికే డీఎస్సీ రాసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వనున్నారు. గతంలోనే నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాలని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా టెట్ గడువును జీవితకాలానికి పెంచింది కేంద్ర ప్రభుత్వం. దీంతో ఒక్కసారి క్వాలిఫై అయితే, మరోసారి రాయాల్సిన అవసరం లేదు. టెట్ మార్కులకు డీఎస్సీలో వెయిటేజీ ఉండటంతో కేవలం ఇప్పటికే టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు తమ స్కోర్ పెంచుకునేందుకు మాత్రమే రాసుకోవచ్చు.

## జీహెచ్‌ఎంసీ సమావేశంలో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల ఘర్షణ

హైదరాబాద్, జులై 06 (తీన్మార్ న్యూస్): జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఎంఐఎం, బీజేపీ కార్పొరేటర్ల మధ్య చోటుచేసుకున్న ఘర్షణపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రియాక్ట్ అయ్యారు. ప్రజా సమస్యలపై నిలదీస్తుంటే వాళ్లే అకారణంగా మా మహిళా కార్పొరేటర్లపై దౌర్జన్యం చేశారని ఆరోపించారు. శనివారం కౌన్సిల్ మీటింగ్ అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలు, పదవులపై ఉన్న ధ్యాస ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని మండిపడ్డారు. దీనికి శనివారం కౌన్సిల్‌లో జరిగిన ఘటనే నిదర్శనమని చెప్పారు. గత బీఆర్ఎస్ హయాంలో జరిగినట్లుగానే ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ తుంగలోకి తొక్కుతోందని విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీ కూడా ఇదే తరహాలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పనిచేసి ప్రజాగ్రహానికి గురైందని, కాంగ్రెస్ కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## జూలై 22 నుంచి ప్రారంభంకానున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలు

న్యూ ఢిల్లీ, జులై 06 (తీన్మార్ న్యూస్): జూలై 22 నుంచి కేంద్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. జూలై 23న పార్లమెంట్ లో 2024-25 బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్. వరుసగా ఏడోసారి పార్లమెంట్ లో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న తొలి ఆర్థిక మంత్రిగా సీతారామన్ రికార్డ్ సృష్టించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు జూలై 22 నుంచి ఆగస్టు 12 వరకు జరుగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. జూలై 23నపార్లమెంట్ లో బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. కేంద్రం సిఫార్సు మేరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు, బడ్జెట్ కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు చెప్పారు.

తాత్కాలిక బడ్జెట్ లోక్ సభ ఎన్నికలకు ముందు ఫిబ్రవరిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తాత్కాలికంగా మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. సంప్రదాయం ప్రకారం లోక్ సభ ఎన్నికలు జరిగే ముందు మధ్యంతర బడ్జెట్ ను ప్రవేశ పెడ్తారు. అందులో కీలకమైన పాలసీ ప్రతిపాదనలు, ముఖ్యమైన ఆర్థిక నిర్ణయాలు ఉండవు. లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి సాయంతో మూడో సారి మోదీ ప్రభుత్వం ఏర్పడటంతో నిర్మలా సీతారామన్ 2024-25కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టబోతున్నారు.

# రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఇండ్ల కన్నా కనెక్షన్లే ఎక్కువ

మొదటి పేజీ తరువాయి

సర్కార్ చేపట్టిన సర్వే లెక్కలు వెల్లడిస్తున్నాయి. గత సర్కార్ హయాంలో మిషన్ భగీరథ నీళ్లు గ్రామాలకు సగం మాత్రమే వచ్చినా, పూర్తిగా రాకపోయినా వస్తున్నట్టుగానే సెక్రటరీలు, సర్పంచ్ ల సంతకాలతో బలవంతంగా రిపోర్టులు తీసుకున్న వ్యవహారాలు ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. సుమారు రూ.42 వేల కోట్లు ఖర్చు చేసి ఈ స్కీమ్ కింద వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్, పైప్ లైన్లు ఏర్పాటు చేసినా గ్రామాల్లో సగం ఇండ్లకు కూడా తాగునీరందడం లేదు. దీంతో గ్రామపంచాయతీల్లో పాత బావులు, బోర్లకు మోటార్లు పెట్టి సర్పంచ్ లు, సెక్రటరీలు తాగునీటిని సప్లై చేయాల్సి వస్తోంది. భగీరథ స్కీమ్ వచ్చాక జీపీలకు ఇక కరెంట్ బిల్లుల భారం ఉండదని అప్పటి సీఎం కేసీఆర్ చెప్పినప్పటికీ గ్రామాల్లో ఏనాడూ మోటార్ల కరెంట్ బిల్లులు జీరో వచ్చింది లేదని, స్కీమ్ మొదలైనప్పటి నుంచి సమాంతరంగా బోర్లు, బావులు వాడకం ఉందని పంచాయతీ సెక్రటరీలు, తాజా మాజీ సర్పంచులు వెల్లడిస్తున్నారు.

**నల్లా కనెక్షన్లపై నాటి సర్కార్ తప్పుడు లెక్కలు**

మిషన్ భగీరథను సక్సెస్ ఫుల్ స్కీమ్‌గా చూపేందుకు గత సర్కార్ తాపత్రయపడింది. వందకు వంద శాతం నల్లా కనెక్షన్లు ఉన్నట్టు కేంద్రానికి నివేదికలు ఇచ్చింది. ఫలితంగా కేంద్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు అందించిన జల్ శక్తి మిషన్ నిధులు కోట్లాది రూపాయలు తెలంగాణకు రాకుండా పోయాయి. కొన్ని జిల్లాల్లో సర్కారు మెప్పు కోసం అధికారులు ఓవరాక్షన్ చేశారు. ఉన్న ఇండ్లకన్నా నల్లా కనెక్షన్లే ఎక్కువ చూపారు. తాజా సర్వేలో ఆ తప్పుడు లెక్కలన్నీ బయటకు వస్తున్నాయి. ఉదాహరణకు నిజామాబాద్ జిల్లాలో 2,59,580 ఇండ్లు ఉండగా, ఏకంగా 2,86,159 మిషన్ భగీరథ కనెక్షన్లు ఇచ్చినట్టు, మనిషికి రోజుకు 100 లీటర్ల చొప్పున అందిస్తున్నట్టు రికార్డుల్లో రాసుకున్నారు. చాలా జిల్లాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. యాదాద్రి జిల్లాలో కొన్ని ఇండ్లకు ఒకటే నల్లా కనెక్షన్ ఇచ్చినా, అవే ఇంటి నంబర్లపై రెండు నుంచి మూడు కనెక్షన్లు ఇచ్చినట్టు రాసుకున్నారు. ఈ జిల్లాలో ఖాళీ ప్లాట్లకు, కూలిపోయిన ఇండ్లకు సైతం కనెక్షన్లు ఇచ్చినట్టు నమోదు చేశారు. ఇలా ఒక్కో గ్రామంలో వందకు పైగా డబుల్ కనెక్షన్లు ఇచ్చినట్టు చూపి, ఆ మేరకు డబ్బులు కొట్టేశారు. ఈ జిల్లాలో ఇండ్ల సంఖ్యకు మించి సుమారు 20 వేల కనెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్ సర్కారు చెప్పినట్టు 100% ఇండ్లకు మిషన్‌భగీరథ కనెక్షన్లు ఎక్కడా లేవు. ఉదాహరణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు జరిగిన సర్వేలో నల్లా కనెక్షన్లు లేనివి, ఆన్‌లైన్‌లో నమోదు కాని ఇండ్లే సుమారు 2 లక్షల వరకు ఉన్నట్టు తేలింది. ఇందులో ఖమ్మం జిల్లాలో 78 వేలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1.24 లక్షల వరకు ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఉన్న 1.70 లక్షల ఇండ్లు సర్వే చేస్తున్న క్రమంలో కొత్తగా 56 వేల ఇండ్లను గుర్తించారు. ఇందులో కొన్ని ఇండ్లలో నల్లా కనెక్షన్లు లేకపోవడం, లేదంటే కనెక్షన్ ఉన్నా ఆన్ లైన్ లో ఎంట్రీ కాకపోవడంతో ఇప్పుడు ఎంట్రీ చేస్తున్నారు. నల్లా కనెక్షన్ల సంఖ్యను ఎక్కువగా చూపేందుకు ఖాళీ ప్లాట్లలో నల్లా ఉన్నట్టు, ఒకే ఇంట్లో రెండు, మూడు నల్లాలు ఉన్నట్టు నమోదు చేశారు. ఇలాంటి అనేక విషయాలు ఇటీవల అంగన్ వాడీలు, పంచాయతీ సెక్రటరీలు చేపట్టిన మిషన్ భగీరథ సర్వేలో వెలుగు చూస్తున్నాయి.

**నడుస్తున్న బోర్లు మోతెక్కుతున్న బిల్లులు**

మిషన్ భగీరథ స్కీమ్ అమల్లోకి వస్తే నేరుగా పైప్ లైన్ల ద్వారా గ్రామాల్లోని ఓవర్ హెడ్ ట్యాంకులకు, అక్కడి నుంచి నల్లాలకు నీళ్లు వస్తాయని, దీంతో అప్పటిదాకా ఉన్న పాత బావులు, బోర్లు బంద్ పెట్టుడేనని, పంచాయతీలకు, మున్సిపాలిటీలకు కరెంట్ బిల్లుల భారం ఉండదని పలు సందర్భాల్లో అప్పటి సీఎం కేసీఆర్ చెప్పారు. కానీ రాష్ట్రంలోని 90% గ్రామాల్లో భగీరథ నీళ్లు సరిపడా రాక బావులు, బోర్లను వినియోగిస్తున్నారు. దీంతో నెలనెలా కరెంట్ బిల్లులు, మోటార్లు కాలితే రిపేర్ ఖర్చులు లక్షల్లో అవుతున్నాయి. చిన్న గ్రామాల్లో నెలకు రూ.50 వేల వరకు, పెద్ద గ్రామాల్లో రూ.లక్షన్నర వరకు బిల్లులు చెల్లిస్తున్నారు. మెదక్ జిల్లాలో అత్యధికంగా బోర్లు, బావుల్లో మోటార్లను రన్ చేసేందుకు 3,904 విద్యుత్ సర్వీసులు ఉండగా, సగటున నెలకు రూ.1.94 కోట్ల కరెంట్ బిల్లు వస్తోంది. కరీంనగర్ జిల్లాలో 2,508 విద్యుత్ సర్వీసులు ఉండగా నెలకు రూ.1.77 కోట్లు, యాదాద్రిలో 2,383 సర్వీసులకు రూ.1.65 కోట్లు, సిద్దిపేటలో 2,164 సర్వీసులు ఉండగా రూ.1.60 కోట్లు, మంచిర్యాల జిల్లాలో 2,067 సర్వీసులు ఉండగా రూ.1.60 కోట్లు, ఖమ్మం జిల్లాలో 1,760 సర్వీసులు ఉండగా నెలకు రూ.1.50 కోట్ల బిల్లు వస్తోంది. ఈ కరెంట్ బిల్లులన్నీ స్ట్రీట్ లైట్స్, నర్సరీలకు సంబంధించినవి కాకుండా కేవలం డ్రింకింగ్ వాటర్ సప్లై కోసం వినియోగించే మోటార్ల బిల్లులు మాత్రమే కావడం గమనార్హం.

# పురుడుపోసి సిబ్బందికి టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సన్మానం

**జన్మించిన పాపకు "బర్త్ డే గిఫ్ట్ గా" లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్**



హైదరాబాద్, జూలై 06 (తీన్మార్ న్యూస్): ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డిపోనకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతారత్నం అనే గర్భిణీ ఆరాంఘర్‌లో బస్సు ఎక్కారు. బహదూర్ పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నటీ ఆస్పత్రికి తరలించారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో స్పందించి సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ, డ్రైవర్ ఎంఎం అలీ సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. వారు చాకచక్యంగా వ్యవహరించడంతోనే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డీఎం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారని. వారిని అలాగే వదిలేస్తే సమాజం ఇబ్బందిపడుతుందన్నారు. ఫీజు రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా మొదట పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు. వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో వివరాలు సేకరించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతుందా? అన్న విషయాన్ని నిర్ధారించుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ సాంప్రదాయా ఉత్సవాలను దేశ వ్యాప్తంగా నిలిచేలా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

పొన్నం ప్రభాకర్ అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. నేటి నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు

## 4లైన్ల కాస్త 12 లైన్లుగా విస్తరించబోతున్న రహదారి

న్యూ ఢిల్లీ, జులై 06 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు మధ్య ప్రస్తుతం ఉన్న నాలుగు లైన్ల రహదారిని త్వరలోనే 12 లైన్లకు విస్తరించబోతున్నారు. ఈ రహదారి పొడవు మొత్తం 576 కిలోమీటర్లు కాగా తెలంగాణలో 210 కిలోమీటర్ల, ఏపీలో 260 కిలోమీటర్లు, కర్ణాటకలో 106 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ రెండు మహానగరాల మధ్య ఈ రహదారిలో ప్రయాణించాలంటే తీవ్రమైన రద్దీ నెలకొంటుంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

విభజన చట్టంలో పేర్కొన్నట్లుగా

ఏపీ ప్రభుత్వం హైదరాబాద్ నుంచి అమరావతి మధ్య కొత్తగా ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలని కోరగా కేంద్రం అంగీకారం తెలిపింది. ప్రస్తుతం హైదరాబాద్-అమరావతి మధ్య 220 కిలోమీటర్ల దూరం ఉంది. కొత్త రహదారితో ఈ రెండు నగరాల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. దీనివల్ల ప్రస్తుతం విజయవాడ-హైదరాబాద్ హైవేపై ఒత్తిడి తగ్గుతుంది. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మించాలని ఏపీ ప్రభుత్వం కోరుతోంది. విభజన హామీ చట్టంలోను దీని ప్రస్తావన ఉండటంతో అంగీకరిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

## రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలం

మొదటి పేజీ తరువాయి

చేపట్టవద్దని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టుకోలేదా.. మరి ఇతర పార్టీ ఎమ్మెల్యేలను ఆ పార్టీలోకి ఎలా చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారంపై ప్రజలు ఆలోచన చేసున్నారని అన్నారు. గ్రూప్ 1 నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కి పెద్దగా తేడా ఏం లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాను డైవర్ట్ చేస్తుందని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావు నియామకం

మొదటి పేజీ తరువాయి

సమర్పించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కేకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కేకే పదవీకాలం ఇంకా రెండేళ్లు ఉంది. దీంతో పీసీసీ చీఫ్ పదవిపై ఆశలు పెట్టుకున్న నేతలు, ఎంపీ ఎన్నికల్లో టిక్కెట్ రాని సీనియర్ నేతలు ఆ సీటుపైనే ఆశలు పెట్టుకున్నారు. అయినా వారి ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. సుప్రీం కోర్టు ప్రముఖ న్యాయవాది, ఏఐసీసీ అధికార ప్రతినిధి అభిషేక్ మనుసింఘ్వీకి సీటు ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కరిగిపోతున్న హిమాలయాలు.... పొంచి ఉన్న ముప్పు

హిమాలయాలు. లక్షల ఏళ్ల క్రితం మొదలైన ఒక మహా నిర్మాణం. ఈ నిర్మాణం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆ నిర్మాణం జరుగుతోంది కాబట్టే ఏడాదికో సెంటీమీటర్ పెరుగుతూ పోతోంది. దీంతో పాటే ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతున్నాయి. హిమాలయాలు పెరుగుతుంటే ప్రమాదం లేదు గానీ.. అక్కడున్న మంచు కరిగితేనే యమ డేంజర్. ఆ ప్రమాదం వెనకున్న ముప్పును అంచనా వేయడం కూడా కష్టమే.మరో 75 ఏళ్లలో.. అంటే 2100 సంవత్సరం నాటికి హిమాలయాలపై ఉన్న మంచు 75 శాతం కరిగిపోతుందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే.. భారీ జల ప్రళయమే వస్తుంది. ఆ మంచు కాస్తా పూర్తిగా కరిగిపోతే.. అప్పుడిక జలప్రళయాలు కాదు.. నదులే ఉనికి కోల్పోతాయి. గంగ, యమున, బ్రహ్మపుత్ర, సింధు నదులు భారతదేశంలోని 40 శాతం మందికి నీటిని అందిస్తున్నాయి. ఈ నదుల నీరే.. తాగునీటి అవసరాలకు, పంటలు పండించడానికి, పరిశ్రమలకు ఉపయోగపడుతున్నాయి. సో, హిమాలయాల్లోని మంచు మొత్తం కరిగిపోతే ఉత్తర భారతదేశమే ఉండదు. అంతకంటే ముందు మరో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మంచు కరుగుతున్న కారణంగా సముద్రమట్టాలు కూడా పెరుగుతాయి. ఇవి దేశంలోని తీరప్రాంతాలను సముద్రంలో కలిపేసుకునే ప్రమాదముంది.హిమాలయాలు కరుగుతున్నాయంటే.. మిగిలిన చోట్ల కూడా అదే పరిస్థితి ఉంటుంది. సో, దీవులు మునిగిపోతాయి. ఆ తరువాత తీరప్రాంతాలన్నీ శాశ్వతంగా జలసమాధి అవుతాయి. ఇప్పటికే, హిమాలయాల్లో సరస్సులు పెరుగుతున్నాయి. ఎక్కడైనా సరస్సులు పెరిగితే సంతోషిస్తారు. కాని, అదే పని హిమాలయాల్లో జరిగితే మాత్రం భయపడతారు. అవన్నీ కట్టలు తెంచుకుని విరుచుకుపడేది జనావాసాలపైనే. 2000 నుంచి 2020 మధ్య 1.7 గిగా టన్నుల మంచు కరిగిపోయిందని లెక్కవేశారు. అంటే అటుఇటుగా రెండు లక్షల కోట్ల కిలోల మంచు.హిమాలయాల్లోని మంచు కరిగిపోతే.. అక్కడ జీవవైవిధ్యం దెబ్బ తింటుంది. అక్కడి వాతావరణం కారణంగా ఎంతో విలువైన ఆయుర్వేద మూలికలు పెరుగుతున్నాయి. అవన్నీ మాయం అవుతాయి. చలి ప్రాంతంలో జీవించే జంతువులన్నీ అలాంటి ప్రాంతం కోసం వెతుక్కుంటూ వెళ్లే క్రమంలో అంతరించిపోతాయి కూడా.సాధారణంగా హిమాలయాల వంటి ప్రదేశాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కశాతం పెరగడమే ప్రమాదం. వాతావరణం అల్లకల్లోలంగా మారుతుంది. అలాంటిది రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగింది. దీనికి కారణం ఆధ్యాత్మికత పేరుతో పెరుగుతున్న పర్యాటకం. అక్కడికి వెళ్లే వారికి సౌకర్యాలు కావాల్సి వచ్చింది. రోడ్లు, సొరంగాలు, బిల్డింగులు, బ్రిడ్జిలు ఎడాపెడా కట్టేశారు. నిర్మాణాలకు, నిర్వహణకు కరెంట్ కావాల్సి వచ్చింది. అంతే, అక్కడే భారీ జలవిద్యుత్ కేంద్రాలు నిర్మించారు. ఎక్కడైనా సరే.. నిర్మాణాలు జరిగితే ఆటోమేటిక్‌గా ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీనికితోడు అక్కడి వాతావరణం కాలుష్యమయం అవుతోంది. అక్కడ పడేసే చెత్త అంతాఇంతా కాదు. అమర్‌నాథ్ యాత్ర జరిగితే.. ఆ ఏడాది కనీసం వెయ్యి టన్నుల చెత్త తయారవుతోంది. భక్తులే ఇలా ఉంటే పర్యాటకులు ఇంకెలా ఉంటారు. అందుకే ఎవరెస్ట్‌కు మరో పేరు ఉంది. 2004 నుంచి 2020 మధ్య హిమాలయాల్లో 840 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక పెద్ద మైదాన ప్రాంతం ఏర్పడింది. 2004 ముందు వరకు ఆ మైదాన ప్రాంతమంతా దట్టమైన మంచుతో కప్పబడి ఉండేది. సో, 2100 సంవత్సరం నాటికి హిమాలయాల్లోని 75 శాతం మంచు కరిగిపోతుందనే చెప్పాలి. టిబెట్‌లో ఏర్పడిన సింధు నది వల్ల పాకిస్తాన్ ఏకంగా 90 శాతం ఆహార ఉత్పత్తులను తయారు చేసుకోగలుగుతోంది. రేపొద్దున సింధు నది అన్నదే లేకపోతే.. పాకిస్తాన్ కూడా లేనట్టే. అందుకే పాకిస్తాన్ ఇప్పుడు టెన్షన్ పడుతోంది. నిజానికి హిమాలయాల వల్ల 8 దేశాలు లాభం పొందుతున్నాయి. సో.. వీటి సంరక్షణ బాధ్యత అన్ని దేశాలది అని మర్చిపోకూడదు. కానీ పాకిస్తాన్ ఈ విషయంలో ఇంకొంచెం ఎక్కువగా శ్రద్ధ చూపాలి. లేదంటే దానికి డేంజర్ బెల్స్ మోగుతున్నట్టే.హిమాలయాల్లో మంచు కింద ఏముందో తెలీదు గానీ.. ధ్రువ ప్రాంతాల్లో సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియా పెద్దమొత్తంలో ఉండొచ్చని చెబుతున్నారు. మంచు కరిగి, ఆ వాతావరణానికి డీకంపోజ్ అయితే.. అదే ఉష్ణోగ్రతలను మరింత పెంచుతుంది. ఇక్కడ మరో ప్రమాదం కూడా ఉంది. వందల ఏళ్లుగా మంచుకింద కప్పబడి ఉన్న వైరస్‌లు మళ్లీ ప్రాణం పోసుకుంటాయట. అదే జరిగితే.. కొత్తకొత్త వైరస్‌లు మనిషిపై దండెత్తే అవకాశం ఉంది. ఒకవేళ ఆ ప్రమాదం ధ్రువప్రాంతాల్లో కాకుండా హిమాలయాల్లోనే జరిగితే..? ఇప్పటికైతే అలాంటి ప్రమాదం ఉందని ఎవరూ చెప్పలేదు. కాని, ఎవరూ చెప్పనంత మాత్రాన, ఇప్పటి వరకు కనుక్కోనంత మాత్రాన అక్కడ ఆ ప్రమాదం లేదని చెప్పలేం. సో, హిమాలయాల్లో మంచు కరగడం ఈ విధంగా కూడా ప్రమాదకరమే అని చెప్పాలి. అందుకే ప్రభుత్వాలు ఇప్పటికైనా హిమాలయాల పరిరక్షణకు నడుం బిగించాలి. హిమాలయాల రక్షణకు కార్యాచరణ ప్రణాళికను తక్షణమే అమలు చేయాలి. అప్పుడే ముప్పు నుంచి కొంతైనా తప్పించుకోగలం. చిన్న గ్లేసియర్స్ కరిగితేనే ఇంత ప్రమాదం జరిగితే.. హిందూకుష్ ప్రాంతంలో ఏకంగా 54 వేల గ్లేసియర్లు ఉన్నాయి. ఇవన్నీ దాదాపు 60 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయి. అవన్నీ కరిగితే.. జరగబోయే ప్రళయం ఊహకైనా అందుతుందా? అసలు ఆ ప్రమాదం దిశగా ఎవరైనా ఆలోచించారా?ఒకప్పుడు హిమాలయాల్లో చాలా తక్కువ ఎత్తులోనే మంచు కనిపించేది. 1976లో హిమాలయాలకు వెళ్లినప్పుడు.. 4వేల 900 మీటర్ల ఎత్తు చేరే సరికే మంచు రేఖ కనిపించేది. 2006లో వెళ్లినప్పుడు 5వేల 200 మీటర్లకు వెళ్తే గానీ మంచు కనిపించలేదు. అంటే, మంచు 300 మీటర్లు తగ్గిపోయినట్టే కదా. మంచు కరిగితే ఏమవుతుందిలే అని అనుకుంటాం గానీ.. ఈమధ్య లాజ్‌ఏంజెల్స్ నగరం ఎంత పెద్దగా ఉంటుందో అంత పెద్ద మంచు ఫలక కరిగిపోయిందట అంటార్కిటికా ధ్రువ ప్రాంతంలో. ఆ నీరంతా ఏమైపోతుంది? చివరికి సముద్రంలోనే కలుస్తుంది. అంటే సముద్రమట్టం పెరుగుతుంది. కేరళలో మొదలయ్యే నైరుతి రుతుపవనాలు హిమాలయాలను తాకి అవే ఈశాన్య రుతుపవనాలుగా మారతాయి.

# చెలిమిల్లలో సమస్యలు తాండవం

## అభివృద్ధిపై కౌన్సిలర్లు పెదముఖం



పెబ్బేరు, జూలై 06(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిళ్ల గ్రామం సమస్యలు తాండవిస్తున్నాయి. సమస్యలపై ప్రజలు పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. సమస్యల సరిష్కారం దేవుడెరుగు అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇలాంటి నాయకులనా గెలిపించుకున్నది అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. వర్షాకాలం వస్తే ఇళ్ల ముందన నీరు నిలుస్తోంది. దాని గురించి అధికారులకు, పాలకుల దృష్టికి తీసుకెళ్లినా రెండేళుగా పెడచెవిన పెట్టారు. ఈ విషయమై గ్రామస్థులు వివిధ సమస్యలపై ఎమ్మెల్యే సారు మా ఊరిని పట్టించుకోండి అంటూ వివిధ వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు పెట్టడంతో అది వైరల్గా మారింది. పెబ్బేరు మున్సిపాలిటీ కాకమునుపు గ్రామ పంచాయతీగా ఉన్న చెలిమిళ్ల గ్రామం కొత్త మున్సిపాలిటీగా పెబ్బేరు ఏర్పడిన సమయంలో పెబ్బేరులో విలీనమైంది. గ్రామం మున్సిపాలిటీలో కలవడంతో అభివృద్ధి చెందుతుంది కదా అని ప్రజలు ఎన్నో ఆశలతో ఇద్దరు నాయకులకు పాలకులుగా అవకాశమిస్తే ఏనాడూ ఒక మంచి చేసిన పాపాన పనోలేదని తిట్టుకునే పరిస్థితి నెలకొంది. గ్రామంలో రెండు చోట్ల వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. కొన్ని రోజులు బాగానే నడిచాయి రెండేళ్ల కిందటి నుంచి అవి రిపేరుకు చేరడంతో మరుగున న పడ్డాయి. ఇప్పటి వరకు వాటిని బాగు చేయించింది కూడా లేదు. గ్రామంలో సీసీ రోడ్డు ఎత్తు పెంచి వేయడంతో కొన్ని కాలనీల్లో నీరు ఇళ్ల ముందు నిలిచి దోమల బెడద ఎక్కువైంది. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్న ఘటనలు జరుగుతున్నాయి. అయినా ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే ఆవార్డుల కౌన్సిలర్లు చూసుకుంటారని సమాధానం ఇస్తుండటం ఆశ్చర్యంగా ఉంది. గ్రామంలో సరైన సి సి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం బాధాకరం. మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తుందో తెలియదు. తాగు నీరు కావాలంటే ఊర్లోకి వచ్చే ప్రైవేటు వాటర్ ట్యాంకర్లే దిక్కుగా మారాయి. అన్ని గ్రామాల్లో శ్మశాన వాటికలు అందుబాటులో ఉంటే మున్సిపాలిటీలో కలిసినా కూడా ఇప్పటివరకు శ్మశాన వాటిక లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. రైతులు తమ పొలాల్లోకి వెళ్లాలంటే కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పొలాలకు వెళ్లే దారులన్నీ ముళ్ల కంపలతో నిండిపోయాయి. అదేవిధంగా గ్రామంలోని కింది గేరిలో స్కూలు వద్ద ముళ్ల పొదలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. గ్రామంలో ఆట స్థలం అంటూ ఏదీ లేదు. పిల్లలు ఎక్కడపడితే అక్కడ ఆడుకుంటూ ఉంటారు. పార్కులు లేవు. గ్రామానికి మధ్య నుండి వెళ్లిన జూరాల కాలువకు రిటైనింగ్ వాల్స్ లేవు. అదేవిధంగా గ్రామంలో ఇంటి ముందు, పక్కల ఉండే ప్రభుత్వ రోడ్లను సైతం ఎవరికి వారు ఆక్రమించుకున్నా పట్టించుకునేవారు ఎవరూ లేరు. పరిసరాల పరిశుభ్రత పైనా అధికారులు, పాలకుల పట్టింపు లేదు. ఇప్పటిదాకా ఏ అధికారి గ్రామానికి వచ్చి అభివృద్ధిపై పరిశీలించిన దాఖలాలూ లేవు. కనుక ఎమ్మెల్యే మేఘా రెడ్డి చెలిమిళ్ల గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను పరిష్కరించి అభివృద్ధిపై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

## మీడియాకు సమాచారం ఇవ్వని రెవెన్యూ అధికారులు



పెబ్బేరు, జూలై 06(తీన్మార్ న్యూస్): అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్‌లను తహసిల్దార్ లక్ష్మీ, నాయబ్ తహసిల్దార్ లక్ష్మీకాంత్ పట్టుకుని వనపర్తి ఆర్డీవో కు సమాచారం ఇచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. మండలంలోని రాంపూర్ గ్రామ శివారులో ఇసుకను తరలిస్తున్న ఆరు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకుని విచారించారు. ఇసుక తరలింపునకు ఎలాంటి అనుమతి పత్రాలు లేవని గుర్తించినట్లు తెలిపారు.

**ఆలస్యంగా మీడియాకు సమాచారం**

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులు తహసిల్దార్ లక్ష్మీ ఆధ్వర్యంలో పట్టుకోగా తాసిల్దార్ వాట్సాప్ గ్రూప్ లో విలేకరులు ప్రశ్నించగా అప్పుడు మీడియాకు సమాచారం ఇచ్చారు. మీడియాకు సమాచారం ఇవ్వడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని పత్రిక విలేకరులు తహసిల్దార్ లక్ష్మీని ప్రశ్నించారు. అందుకు ఆమె ఎలాంటి సమాధానం చెప్పలేదు

# గరిడేపల్లి లో రక్తదాన శిబిరం

- వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు
- రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం
- మొక్కలు నాటుతున్న వాసవి క్లబ్ సభ్యులు
- వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్






గరిడేపల్లి, జూలై 06(తీన్మార్ న్యూస్): మండల కేంద్రమైన గరిడేపల్లి లో వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో కోదాడకు చెందిన రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 18 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు వాసవి, వనిత క్లబ్ వారు పండ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా మండల వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. శిబిరానికి వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులను ఆయన అభినందించారు. రెడ్ క్రాస్ సహకారంతో సేకరించిన రక్తం ఆపదలో ఉన్న రోగికి ఉపయోగించి అతని ప్రాణాన్ని రక్షించిన అవకాశం రక్తదానం చేసిన వారికి దక్కుతుందన్నారు. ఈ శిబిరానికి సహకరించిన యూనియన్ రక్త పరీక్ష కేంద్రం నిర్వాహకులు బొమ్మగాని సాయి గౌడ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు గ్లాసులు పంపించేశారు దీంతోపాటు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు పోలీస్ స్టేషన్కు 7వేల రూపాయల విలువగల గేటును బహూకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, వైస్ గవర్నర్ సెక్రెటరీ వేణుమాధవ్, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత, రెడ్ క్రాస్ వైస్ ప్రెసిడెంట్ ఐపిసి పబ్బ గీత, జిల్లా కమిటీ సభ్యులు కొమరవెల్లి రంగారావు, ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కర్, గరినే శ్రీనివాసరావు, జగన్ ప్రసాద్, ఇమ్మడి సతీష్, కౌన్సిలర్ సామారంగారావు, వెంపటి ప్రసాద్, రమేష్, శ్రీనివాస్ ఉప్పల విద్యాసాగర్, వనిత క్లబ్ కోశాధికారి గెల్లి పుష్పలత, కార్యదర్శి ఇలింద్ర కల్పన, యూనియన్ ల్యాబ్ నిర్వాహకులు బొమ్మగాని సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళి



యాదగిరిగుట్ట, జూలై 06(తీన్మార్ న్యూస్): మాజీ భారత ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పులా మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ వివిధ కేంద్ర మంత్రి పదవులు చేపట్టి దేశానికి చేసిన సేవలు మరువలేనివని హరిత విప్లవ పితామహుడుగా తంతి తపాలా శాఖ మంత్రిగా రక్షణ మంత్రిగా అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకరించి ఆ పదవులకే వన్నె తీసుకువచ్చిన ఘనత ఆయనకే చెందుతుందని, దేశానికి ఆయన చేసిన సేవలకు గాను ఆయనకి భారతరత్న పురస్కారం ఇచ్చి ఆయన గౌరవాన్ని మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగయాదగిరిగుట్ట 3వ వార్డ్ కౌన్సర్ బూడిద సురేందర్, ఎస్ ఎల్ ఎన్ ఎస్ రిటెర్డ్ ఏ ఈ వో మేడి శివకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు బూడిద జానీ, గుర్రం మహేందర్ దళిత నాయకులు సాధువేల్లి కుమార్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన ప్రభుత్వ విప్





రాజాపేట, జూలై 06(తీన్మార్ న్యూస్): రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన ఆర్. చంద్రకళ, పాముకుంట గ్రామానికి చెందిన మల్లయ్య లకి శనివారం సీఎం సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం అందజేశారు. కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, యువజన విభాగ మండల శాఖ అధ్యక్షులు ఇంజ నరేష్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, రంగ నరేష్, బత్తిని పాండు, డొంకెన వెంకటేశం గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న దేషబోయిన నరేష్





- పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చిట్యాల, జూలై 06(తీన్మార్ న్యూస్): మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య కుమారుడు దేశబోయిన నరేష్ ఇటీవల కాలంలో ప్రమాదవశాత్తు బైక్ పై కిందపడి గాయాలు కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నరేష్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్, మండల నాయకులు అంశాల శ్రవణ్ కుమార్, గోలి మహేష్, మంకాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గోలి నరేష్, రజక, ఎన్ఎస్యుఐ నాయకులు భైకాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు విద్యార్థినికి డాక్టరేట్



- కెమిస్ట్రీలో డాక్టరేట్ పట్టా
- ఉస్మానియా నుండి డాక్టరేట్
- డాక్టర్ పట్టా పొందిన మద్దూర్ స్వాతికి ప్రశంసల వెల్లువ

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 06(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ పట్టణంలోని గోల్డ్ పార్క్ కాలనీకి చెందిన మద్దూర్ స్వాతి డాక్టరేట్ పొందారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో పలు అంశాలలో పరిశోధనలు చేపట్టారు. ఈ అంశంలో ప్రత్యేకించి ప్రత్యేక పరిశోధనలు చేపట్టడంతో మద్దూరు స్వాతి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుడు శివరాజ్ ఆధ్వర్యంలో స్వాతి పరిశోధనలు చేపట్టారు. కెమిస్ట్రీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి మద్దూర్ స్వాతి డాక్టరేట్ పట్టాను పొందడంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**– మాదిగట్ల గ్రామ బిఆర్ఎస్ నాయకుడు, 30 మంది కార్యకర్తలు చేరిక**

వనపర్తి ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామం నుండి బుచ్చి లింగం ఆయన అనుచర వర్గం 30 మంది తిరిగి సొంతగూటికి బిఆర్ఎస్ పార్టీ నుండి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతూ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి చిన్నారెడ్డి మార్గదర్శనంలో నడవాలని నిర్ణయించుకుని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. భవిష్యత్తులో కూడా చాలా మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో శివుడు, దినేష్, మల్లికార్జున్, కళ్యాణ్, శివరాజ్, ధనుంజయ్ గౌడ్, శివారెడ్డి, (అల్వాల్) లక్ష్మీకాంత్ రెడ్డి జనార్దన్, దినేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# హత్య చేసిన వారిని శిక్షించాలనీ క్యాండీల్ ర్యాలితో నిరసన

**బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు**

ములుగు, జూలై 06 (తీన్మార్ న్యూస్): శనివారం ములుగు జిల్లా బస్ స్టాండ్ అంబేద్కర్ సెంటర్ దగ్గర కాండీల్ ర్యాలీ నిర్వహించి రోజున బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ ని హత్య చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ అన్నారు. తదనంతరం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని మరిచి హత్య రాజకీయాలను ప్రేరేపిస్తున్నాయని అన్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు రక్షణ లేకుండా, కుల రాజకీయాలు చేస్తూ బహుజనులను విడదీసి కులాల మధ్య వైరం సృష్టించి హత్య రాజకీయాలు చేసేలా ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ప్రజలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. ఈ హత్య రాజకీయాలకు స్వస్తి పలికి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్ష పడేలా చర్యలు



తీసుకోకపోతే ఈ ప్రభుత్వాలను పడగొట్టేంతవరకు నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బుర్రి దేవేందర్, గణేష్, అసెంబ్లీ నాయకులు సోను, ప్రకాష్, శ్రీను, బుచ్చయ్య, రవీందర్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

# చెప్పేవన్నీ శ్రీరంగ నీతులు..... ప్రోటోకాల్ పాటించని ప్రజా ప్రతినిధులు.

వనపర్తి ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్): మొన్న జరిగిన కర్నె తండా హాస్పిటల్ ఓపెనింగ్ లో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ నేను ఎంతో కష్టపడి తెచ్చిన హాస్పిటల్ ఓపెనింగ్ ను అడ్డుకోవడం కరెక్టు కాదు అన్నారు. మరి ఆయన 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎందుకు పూర్తి చేసి ఓపెనింగ్ చేయలేకపోయరు. ఈ రోజు ఘన్పూర్ మండలంలోని పూర్తిస్థాయిలో 22 తాండాలు మరియు రెండు తాండలు ఊరుతో అనుబంధంగాహొఉన్నాయి. అయితే కర్నె తండలో దాదాపు 400-500 జనాభా మాత్రమే ఉన్నటువంటి తండాలో హాస్పిటల్ అవసరమా, వేల సంఖ్యలో జనాభా కలిగిన తాండలకు హాస్పిటల్ అవసరమా ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాము ప్రతి సందర్భంలో ఘనపురం మండలానికి సంబంధించిన తాండలను బాగా అభివృద్ధి చేశానని అనేక వేదికలపై చెప్పిన మాజీ ఎంపీపీ కర్ణతాండలో తప్ప మిగిలిన తాండలలో అభివృద్ధి చూపించగలరా మండలంలో ఉండే గిరిజనులను ఓట్ బ్యాంకుగా ఉపయోగించుకొని ఆయన మాత్రమే అభివృద్ధి చెందారు తప్ప గిరిజనలు అభివృద్ధి చెందలేదు అనే విషయం మాజీ మంత్రి మరియు ప్రస్తుత ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డికి కూడా తెలుసు అయినా హాస్పిటల్ లో కరెంటు నీరు ఫర్నిచర్ మరియు స్టాఫ్ లను నియమించక ముందే ఎలా ఓపెనింగ్ చేస్తారని, మండల గిరిజన కాంగ్రెస్ నాయకులు దీనిని తీవ్రంగా ఖండించారు, ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డికి మండల గిరిజన కాంగ్రెస్ నాయకులు రెండు చేతులెత్తి నమస్కరిస్తూ గత పది సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతిలో ఎత్తుకొని కష్టపడిన వారిని విస్మరించి ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు ఆహ్వానం పంపిస్తే వెళ్లడం ఎంతవరకు సమంజసం, టిఆర్ఎస్ నాయకులు గత పది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీని అవహేళన చేసి కాంగ్రెస్ కార్యకర్తల పైన కక్షపూరితమైన





కేసులు పెట్టి వేధించారు అయినా గతంలో మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ తన అనుచరులతో గణపురం మండల కేంద్రంలో చిన్నారెడ్డి పై జరిపిన దాడి విషయం మంత్రి మర్చిపోయారా కానీ అట్టి విషయాన్ని మండల గిరిజన కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. టిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ మీ ముందరనే మన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎటువంటి కార్యక్రమం చేపట్టిన మేము అడ్డుకుంటామని చెప్పినప్పటికీ మీరు ఎలా అడ్డుకుంటారని మీరు, ఎందుకు ప్రశ్నించలేదు, దీనిని కూడా మండల గిరిజన కాంగ్రెస్ నాయకులు ఖండిస్తున్నారు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘ రెడ్డి మరియు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ల మధ్య ఏమైనా సమస్యలు ఉంటే అధిష్టానం దగ్గర పరిష్కరించుకోవాలి కానీ ప్రతిపక్ష నాయకులను ప్రోత్సహించకూడదని మా యొక్క మనవి. మండల గిరిజన కాంగ్రెస్ నాయకులు, చిన్నారెడ్డి కి విజ్ఞప్తి చేస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకుల కార్యక్రమాలకు హాజరు కాకూడదని మనవి. పది సంవత్సరాల నుండి కష్టపడుతున్న నిజమైన కాంగ్రెస్ నాయకులను గుర్తించి వారిని గుర్తించి ప్రోత్సహించి వారి కార్యక్రమాలకు హాజరు కాగలరని మా యొక్క మనవి. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం అయితే కాంగ్రెస్ పార్టీ ప్రమాదంలో పడుతుందని మేము ఆవేదన వ్యక్తం చేస్తున్నాము. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని తాండలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించి అభివృద్ధి పథంలో నడిపిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, రవి నాయక్, లక్ష్మణ్ నాయక్ రాములు నాయక్, సంతోష్ నాయక్, పందు నాయక్, శీను నాయక్ మరియు వివిధ తండాల నుంచి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**– ఘన నివాళులర్పించిన బాబు జగ్జీవన్ రామ్ ఆత్మకూరు మండలం కమిటీ**

ఆత్మకూర్, జులై 06(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో భారత పార్లమెంటరీ నేత భారత ఉపప్రధానిగా సేవలందించి జాతి ప్రయోజనాలు కార్మిక వర్గ ప్రయోజనాలు నెరవేర్చినటువంటి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆయన వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆత్మకూరు మున్సిపల్ కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ చిత్రపటానికి ఆత్మకూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ బాబు జగ్జీవన్ రామ్ ఆత్మకూరు మండలం కమిటీ అధ్యక్షులు జానకి రాములు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆలోచన విధానంతో రాజకీయ చైతన్యం కలిగిన ప్రతి ఒక్కరు జాతి ప్రయోజనాలకు కృషి చేయాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మండ్ల అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఎనుముల కిషోర్ కుమార్, వనపర్తి జిల్లా అధ్యక్షులు అజ్జపాగా లక్ష్మణ్, బిజెపి ఎస్సీ మోర్చా వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెల్లి రాము, మణి వర్ధన్ రెడ్డి, గాలి పంపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ లో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు

**– పలు శాంపిల్ సేకరణ**

**– రిపోర్టులు ఆధారంగా చర్యలు తప్పవని హెచ్చరిక జారీ**





నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్): నల్లగొండ పట్టణంలోని పలు వైన్స్ వైన్ షాపుల మీద మరియు హెూటల్స్ పై, జోనల్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి, నల్గొండ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి.స్వాతి తో కలిసి ఆకస్మిక దాడులు జరపగా, వైన్ షాప్ యజమాను దారులు ప్రభుత్వం నిబంధన లకు విరుద్ధంగా ఎఫ్ ఎస్ ఎస్ ఏ లైసెన్స్ అనుమతులు లేకుండా విక్రయాలు జరుగుతు



న్నందున నోటీసులు ఇచ్చారు. మరియు వాళ్లు అమ్మే ఆల్కహాల్ కూడా ఆహార పరిరక్షణ ప్రమాణాల చట్టంలోకు అనుకూలంగా లేవని అనుమానించి వివిధ రకాల ఆల్కహాల్ శాంపుల్స్ ని సేకరించారు. శాంపుల్స్ నివేదికల ఆధారంగా వారి మీద తీవ్రతను బట్టి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే కల్తీ మద్యం గాని, మద్యం ను మిస్ బ్రాండింగ్ చేసి అమ్మినట్లయితే కూడా చట్టపరమైనటువంటి కేసులు శిక్షలు ఉంటాయని హెచ్చరిం చారు. అలాగే ప్రతి వైన్స్ వ్యాపారదారుడు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సు తప్పనిసరిగా పొందాలని లేనియెడల ఐదు లక్షల జరిమానాలతో పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.

# తమిళనాడు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడి దారుణ హత్య

**– ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**– దోషులను కఠినంగా శిక్షించాలి**

**– బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్): బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. పెరంబూర్‌లోని తన ఇంటి సమీపంలో కొందరు పార్టీ కార్యకర్తలతో ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతుండగా, ఆరుగురు దుండగులు దాడి చేశారు. ద్విచక్ర వాహనాలపై వచ్చిన దుండగులు పదునైన ఆయుధాలతో ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నరికి చంపి పరారయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినా, అప్పటికే ఆర్మ్‌స్ట్రాంగ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గతేడాది ఆర్కాట్ సురేష్ అనే గ్యాంగ్‌స్టర్ హత్యకు



ఆర్మ్‌స్ట్రాంగ్‌కు సంబంధం ఉందని, ప్రతీకార కోసమే హత్యే అయ్యుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను మేడి ప్రియదర్శిని తీవ్రంగా ఖండించారు. స్టాలిన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని మండిపడ్డారు. హత్యపై స్పందించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఆర్మ్‌స్ట్రాంగ్ ను దళితుల బలమైన గొంతుగా అభివర్ణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి అధికారం లోకి వచ్చాక మత పరమైన, కుల వివక్షతో కూడిన హత్యలు పెరిగాయని, ప్రశ్నించే వారిపై దాడులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లపై, మహిళలపై దాడులు పెరిగాయన్నారు. ఇలాంటి ఘటనలు అణిచివేసి, నేరస్థులను శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయ స్థానాలు కూడా ఇలాంటి ఘటనలు కేసులను వేగంగా విచారణ జరిపించలన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించాలి

**– బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్**



ఆత్మకూర్, జులై 06(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నీతి అయోగ్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమానికి మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ కి ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రారంభం చేయాలనుకోవడం సరైనది కాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లుగా అన్న చందంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపడుతున్న మక్తల్ శాసనసభ్యులు మరియు అధికారులు ఎంపీ ని లెక్కచేయకుండా మా ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే ఇకముందు కుదరదని వారు హెచ్చరించారు.

**ఇంతవరకు ఒక లెక్క ఇక ముందు ఒక లెక్క**

రాబోయే రోజుల్లో ముక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ప్రభుత్వపరంగా జరిగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు కానీ శిలాఫలకం ప్రారంభోత్సవ కార్యక్రమాలు సర్వసభ్య సమావేశాలు కానీ తప్పనిసరిగా మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి అరుణమ్మకి ముందస్తు సమాచారం ఇచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించే విధంగా అధికారులు చూసుకోవాలని, అదేవిధంగా గ్రామ మండల మరియు జిల్లా అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల గురించి స్థానిక ఎమ్మెల్యేకి ఏ విధంగా సమాచారం ఇస్తారో ఆ విధంగానే స్థానిక ఎంపీ డీకే అరుణమ్మకు కూడా సమాచారం ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కోరారు.

# పల్లెల్లో, పట్టణాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలి

**– మూడు రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించాలి**

**– గ్రామ స్థాయిలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పిచ్చి మొక్కలు, చెత్తా, చెదారాన్ని తొలగించాలి**

**– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశాలు జారీ**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, జూలై 06(తీన్మార్ న్యూస్): జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో రానున్న 3 రోజులపాటు ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణ తోపాటు, ఇతర ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని, చెత్తా,చెదారాన్ని తీసివేయాలని ఇందుకుగాను గడ్డి, పిచ్చిమొక్కలు తొలగించేందుకు గ్రామపంచాయతీల వారిగా గడ్డికోత యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడ మురికి కాలువలు నిండిపోకుండా చెత్తా, చెదారం అడ్డు రాకుండా తొలగించాలని, ప్రతి ప్రభుత్వ సంస్థ ఆవరణలో శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. అన్ని కార్యాలయాలలో తాగునీటిని ఏర్పాటు చేయడమే కాకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, అవన్నీ పనిచేసే పరిస్థితికి తీసుకురావాలని, ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయినా, వేలాడుతున్నా సరిచేయాలని అన్నారు. బుధవారం వరకు అన్ని గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రంగా ఉంచాలని, గురువారం ప్రజావాణి తర్వాత వీటిని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో అన్ని కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని ఇదివరకే చేపట్టడం జరిగిందని, సోమవారం జిల్లా స్థాయి ప్రజావాణి తర్వాత మధ్యాహ్నం మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు అన్ని కార్యాలయాలను ఇన్చార్జి అధికారులు తనిఖీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఎక్కడైనా చెత్తా, చెదారం కనిపించినా, కార్యాలయ ఆవరణలో పరిశుభ్రంగా లేనట్లయితే సంబంధిత జిల్లా అధికారులే బాధ్యత వహించవలసి ఉంటుందని తెలిపారు. సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఈ సోమవారం సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఒక్కో గ్రామపంచాయతీ వారిగా సమగ్రంగా సమీక్ష చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం మండల స్థాయిలో కో-ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడమే కాకుండా ఆన్లైన్లో సైతం పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు టెలికాన్ఫరెన్సు కు హాజరయ్యారు.

# డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

### పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### బయటి ఆహారం తీసుకోవద్దు కాచి చల్లార్చిన నీటిని తాగాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు, జూలై 06 (తీన్మార్ న్యూస్): డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో చాలా మంది చెరువులు వాగులు చలిమల ద్వారా వచ్చే సహజసిద్ధమైన త్రాగు నీటిని ఉపయోగిస్తున్నారని కానీ అలా చేయడం సురక్షితం కాదని ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉండే ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్ లకు, మహిళ సంఘాల సభ్యులు లకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని దీని ద్వారా స్థానికంగా గ్రామ ప్రజలకు వారు అవగాహన కల్పిస్తారని కలుషిత నీరు త్రాగడం వల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఎక్కడపడితే అక్కడ నీటిని త్రాగవద్దని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్ ను అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.

అటవీ ప్రాంతంలో ఉండే గుత్తి కోయ గ్రామాలలో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులు నిరంతరం గ్రామాలను పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించాలని, మురికిగుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు ఇండ్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం తీసుకోవద్దని తెలిపారు. వర్షాకాలంలో తాజా కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా గుత్తి కోయ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం కోసం స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం కోసం హెల్త్ వాలింటర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన మంచి నీటిని అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిరంతరం శుభ్రం చేయాలని సూచించారు. గ్రామాలలో 10 సంవత్సరాలకు ఆరోగ్య స్థితిగతులు ఇప్పటి స్థితిగతులు చాలా మార్పు వచ్చిందని కావున జబ్బు బారిన పడేవారి సంఖ్య చాలా తగ్గిందని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందికనుక ఆరోగ్య మంత్రి ఆదేశం మేరకు జిల్లాల్లో పర్యవేక్షణలో భాగంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనని తెలుపుతూ అన్ని రకాల పరీక్షలు మరియు మందులు ఆశా స్థాయి నుండి జిల్లా ఆసుపత్రి స్థాయి వరకు అంతట మూడు నెలలకు సరిపడ అందుబాటులో ఉండాలని, సస్పెక్టెడ్ డెంగ్యూ, మలేరియా కేసులను తగిన చికిత్సను అందించి పరిస్థితిని బట్టి పై ఆసుపత్రికి రిఫర్ చేయాలని ముఖ్యంగా జిల్లా ఆస్పత్రిలో కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులకు మరియు కీటక జనతా వ్యాధులకు సంబంధించి వేరువేరు వార్డులను నిర్వహించాలని, ప్రతి రిఫరల్ కేసు యొక్క ట్రాకింగ్ ఉండాలని తెలియజేశారు. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఆరోగ్యశాఖ, ఉమెన్ హెల్త్ అండ్ చైల్డ్ మరియు పంచాయతీరాజ్ తదితర శాఖలందరూ సిబ్బంది కింది స్థాయి నుండి పై స్థాయి వరకు సమన్వయంతో పని చేస్తూ రాబోయే రోజుల కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు. ఆస్పత్రిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు విద్యుత్ సరఫరా అంతరాయాలను బ్లడ్ బ్యాంకుల్లో థియేటర్లో డెలివరీ రూమ్స్ లో వార్డులలో ఉండకూడదని తెలియజేశారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్లో డిఎం అండ్ హెచ్ఓ అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా గత సంవత్సరం స్థితిగతులను, సమస్య ఆత్మక ప్రాంతాలను, వాటిని ఎదుర్కొన్న తీరును వివరించారు. ఈ సంవత్సరంలో జిల్లాలో మే1%ర్% నుండి అసింమాటిక్ సర్వేలో 117 సమస్య ఆత్మక హేబిటేషన్స్లో నిర్వహించడం జరిగిందని, 11 మలేరియా పాజిటివ్ PF కేసులు నిర్ధారించబడ్డాయని తగిన చికిత్స అందించామని, వారందరూ గుత్తి కోయ హబిటేషన్స్ మైగ్రేటెడ్ ప్రజలుగా గుర్తించి ఆ గ్రామాలలో మలేరియాపై అవగాహన కల్పించామని వివరించారు, జూన్ మాసంలో 13వ తేదిన జిల్లా మంత్రి సమక్షంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశాన్ని అనుసరించి అడిషనల్ కలెక్టర్ సూచన మేరకు జిల్లాలో మాస్ మలేరియా టెస్టింగ్ నిర్వహించడం జరిగిందని, 34వేల 146 మందిని స్క్రీన్ చేయడం జరిగిందని దాన్లో మలేరియా కోసం గాను 22వేల 587 ఆర్డీటీ కిట్స్ ను వినియోగించడం జరిగిందని దాని ఫలితంగా 9 మలేరియా పిఎఫ్ పాజిటివ్ లు నిర్ధారించామని, ఆ మలేరియా కేసులకు సరైన చికిత్సను అందించి, అన్ని హ్యాబిటేషన్లకు మలేరియా డెంగ్యూ వంటి కీతకజనిత వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందని వివరించారు. ఈ సంవత్సరంలో 117 మెడికల్ క్యాంపులు నిర్వహించారని దానిలో 20వేల 119 మంది రోగులకు చికిత్స అందించారని మరియు ఇంటింటి సర్వే ప్రారంభమైందని తెలియజేశారు. ఈ సమన్వయ సమావేశానికి జిల్లాలోని జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ పీ జగదీశ్వర్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ మోహన్లాల్, గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పరిసరాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని , ముఖ్యంగా వరద నీరు ప్రవహించే ఐదు మండలాలలో సీజనల్ వ్యాధులు అవకాశం ఉంటుందని, మంచి నీటిని కాచి చల్లార్చి తాగాలి, వేడి ఆహారం భుజించాలి, పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి గుంటలలో నీరు నిల్వకుండా చూసుకోవాలని మురుగు నీటిలో లర్వా పెరగకుండా అవసరమైతే ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూరింటెండెంట్ జగదీశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, ప్రోగ్రాం అధికారి రవీందర్, ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరెంటెంట్ డా. సురేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జినకల దుర్గారావు, ఎంపీడీవోలు, హెచ్ఈ భాస్కర్, ఏపీఓ లు, పంచాయితీ సెక్రటరీ లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రామన్నపేట, జూలై 06(తీన్మార్ న్యూస్): మండలంలోని ఇంద్రపాల నగరం గ్రామానికి చెందిన మల్లం వెంకటేష్(43) ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. శనివారం వారి స్వగ్రామంలో జరిగిన దశదిన్నకర్మలో బాల్య మిత్రులు అందరూ పాల్గొని వెంకటేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబానికి అండగా ఉంటామని బరోసా ఇచ్చి, రూ. 10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపాక సంజయ్ కుమార్, మల్లం మల్లేష్, జినుకల శ్రీనివాస్, జిల్లాల వెంకటేష్ యాదవ్, రాజన్న గారి రాము, నల్ల రవికుమార్, రాచకొండ మహేష్, ఈరపాక రాములు, మాదం లింగం, బోనగిరి వెంకటేష్, సింగనబోయిన శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రిలే నిరాహార దీక్షలు




### వారి డిమాండ్లకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ నాయకులు

ములుగు, జూలై 06 (తీన్మార్ న్యూస్): ములుగు కలెక్టరేట్ ముందు శనివారం అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ రిలే నిరాహార దీక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం సీఐటీయూ రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. వారి డిమాండ్లకు మద్దతుగా మాజీ గ్రంథాలయల చెర్మెన్ పోరిక గోవిందు నాయక్ గమరియు ములుగు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాసు మరియు మండల నాయకులు వారికి మద్దతుగా నిరాహార దీక్షలో పాల్గొనడం జరిగింది. పోరిక గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అంగన్వాడీ టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకి లక్ష రూపాయలు అదేవిధంగా జితంలో సగం పెన్షన్ ఇవ్వాలి మరియు జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలి అని పొరిక గోవిందు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో వైకుంఠము మహేందర్ సాధర్ లాలు తదితరుల పాల్గొనడం జరిగినది.

# రెచ్చిపోయిన ఫ్రెండ్లీ పోలీసులు

హైదరాబాద్: సైదాబాద్ పోలీసు స్టేషన్లో పోలీసుల దాష్టీకం వెలుగులోకి వచ్చింది. తనకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫిర్యాదు దారుడినే పోలీసులు చితకబాదారు. రాంసింగ్ అనే చిరు వ్యాపారిని ఎస్సై సాయి కృష్ణ కానిస్టేబుళ్లు విచక్షణా రహితంగా కొట్టారు. సింగరేణి కాలనీకి రాంసింగ్ భార్య రెండు నెలల క్రితం ఇంటి పక్కన వాళ్లతో గొడవ జరిగింది.అదే రాత్రి ఆమె మృతి చెందింది.తన భార్య మృతికి ఇంటి పక్క వాళ్లే కారణమంటూ పిర్యాదు చేశారు. ఈ కేసు లో సాధారణ మృతిగా పోస్టుమార్టం నివేదిక వచ్చింది. దాని కోసం భర్త రాంసింగ్ బుధవారం రాత్రి సైదాబాద్ పీఎస్ కు వెళ్ళాడు. అతడిని చూసిన ఎస్ ఐ సాయి కృష్ణ అతడిని రూంలోకి తీసుకు వెళ్లి లైట్లు అపి వేసి ఇతర సిబ్బందితో దుర్భాష లాడుతూ చితకబాదారు .విషయం తెలుసుకున్న బాధితుడు కుటుంబ సభ్యులు పీఎస్ కు పెద్ద ఎత్తున్న రావడంతో తో పోలీసులు సర్ది చెప్పి పంపించారు. బాధితుడిని ఉస్మానియా ఆసుపత్రి కి తరలించి చికిత్స చేయించారు. న్యాయం చేయాలంటూ బాధితుడు వేడుకుంటున్నారు.

# మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ పిలువు



ములుగు, జూలై 06 (తీన్మార్ న్యూస్): మంగళవారం రోజున జననేత బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నిధి ప్రతిక్షణం ప్రజాహితం అయ్యి అనుక్షణం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం నిత్యం పరితపించే నాయకురాలు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క పుట్టినరోజు సందర్భంగా జిల్లాలోని అన్ని మండలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి అన్ని మండలలో మండల కమిటీలు , అన్ని గ్రామలలోనీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో హాస్పిటల్,స్కూల్, గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, ఆవరణలలో మొక్కలు నాటలని కోరుతూ అదేవిధంగా జంగాలపల్లి ( ఇంచర్ల ) లోని ఫంక్షన్ హాల్ లో జన్మదిన వేడుకల అనంతరం నూతనంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన పోరిక బలరామ్ నాయక్ కి ఘనంగా సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుందని వారి తెలిపారు. కావున జిల్లాలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, సీతక్క అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ములుగు మండల అధ్యక్షులు ఎం డి చంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, ఎంపీటీసీ మారరాపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

### వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ రంజిత్ కుమార్



హనుమకొండ, జూలై 06 (తీన్మార్ న్యూస్): పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తాని కలిసి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ విడుదల చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ఉపాధ్యక్షుడు రాచకొండ రంజిత మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యను పూర్తిగా పేదవారికి దూరం చేసే ఉద్దేశంతో గత మూడు సంవత్సరాల నుండి రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుందని ఇప్పటికైనా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణం పెండింగ్లో ఉన్న 6,700 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేసి విద్యార్థులకు పై చదువులు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్ ముషరాఫ్ శివ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐ రవీందర్ కు బీఆర్ఎస్ నాయకుల సన్మానం



తాడ్వాయి, జూలై 06 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా తాడ్వాయి మండలం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పస్రా నూతన సీఐ రవీందర్ ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సీఐ రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో కొంతమంది యువత మద్యం మత్తు పదార్థాలు అలవాటు పడుతున్నారని చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. మండలంలో జరిగే కొన్ని నేరాలను అదుపు చేయాలని మనవి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండగల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పోగు నాగేష్, మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ లు గద్దం అరుణ, జాజ చంద్రం మహిళా నాయకులు సోమనాగమ్మ, నాయకులు ఎండి రఫీక్, గడదాసు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# 1:50 అంటున్న టీఎస్పీఎస్సీ...

హైదరాబాద్, తెలంగాణలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులను 1:100 నిష్పత్తిలో ఎంపికచేయాలంటూ ఒకపక్క నిరుద్యోగులు డిమాండ్లు చేస్తుంటే.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం తగ్గేదేలే అంటోంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి 1:50 నిష్పత్తిలోనే 'గ్రూప్-1' మెయిన్స్కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ప్రకటించింది. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మెయిన్స్ పరీక్షకు సాధారణ పరిపాలనశాఖ జారీచేసిన ఉత్తర్వుల(జీవో నెం. 55, 29)లోని నిబంధనల ప్రకారం 1:50 నిష్పత్తిలోనే ఎంపిక చేస్తామని స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికపై హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా.. వారి అభ్యర్థనలను పరిశీలించిన టీజీపీఎస్సీ మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపికచేయడం సాధ్యం కాదని తెలిపింది. ఈ మేరకు అభ్యర్థుల అభ్యర్థనలను తిరస్కరిస్తున్నట్లు వెల్లడిస్తూ ఇటీవల టీజీపీఎస్సీ మెమో జారీచేసింది.

'గ్రూప్-1' ప్రిలిమినరీ పరీక్షలో మెరిట్ ఆధారంగా మెయిన్స్కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని ఇటీవల కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ జరిపిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం.. అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించాలని కమిషన్కు సూచించింది. చట్టానికి లోబడి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఆ నిర్ణయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కమిషన్ను ఆదేశించింది. ఈ మేరకు అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించిన టీజీపీఎస్సీ.. వాటిని తిరస్కరిస్తున్నట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో మెమో దాఖలు చేసింది. అయితే దీనిపై నిరుద్యోగుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

అభ్యర్థనల తిరస్కరణకు కమిషన్ చెప్పిన కారణాలు ఇవీ..

? ప్రభుత్వ సాధారణ పరిపాలనశాఖ జారీ చేసిన 'జీవో నెం.55'ను సవరణ చేస్తూ 'జీవో నం.29' జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ జీవోలోని నిబంధనలకు అనుగుణంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ అయింది.

? గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక విషయం జీవో నెం.29లోని పేరా నం.5లో స్పష్టంగా ఉంది.

? ప్రతి మల్టీజోన్లో ఖాళీల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

? తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీసు రూల్స్ -1996లోని 22, 22ఏ నిబంధనల మేరకు సంబంధిత రిజర్వుడ్ కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య తక్కువైతే, అందుకు అనుగుణంగా ఆ కేటగిరీల నుంచి అదనంగా అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంటుంది.

? ప్రధాన పరీక్షకు అభ్యర్థుల ఎంపికపై ఉద్యోగ ప్రకటన నం.02/ 2024లోని పేజి నం.16లోని పేరా 12 లోని పేరా బీ లోనూ 1:50 నిష్పత్తిలో ఎంపికపై స్పష్టంగా పేర్కొన్నారు.

? ప్రభుత్వ సాధారణ పరిపాలనశాఖ జారీ చేసిన 'జీవో నెం.55'ను సవరణ చేస్తూ 'జీవో నం.29' జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ జీవోలోని నిబంధనలకు అనుగుణంగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ అయింది.

? గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక విషయం జీవో నెం.29లోని పేరా నం.5లో స్పష్టంగా ఉంది.

? ప్రతి మల్టీజోన్లో ఖాళీల సంఖ్యకు అనుగుణంగా 1:50 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.

? తెలంగాణ రాష్ట్ర సబార్డినేట్ సర్వీసు రూల్స్ -1996లోని 22, 22ఏ నిబంధనల మేరకు సంబంధిత రిజర్వుడ్ కేటగిరీల్లో అభ్యర్థుల సంఖ్య తక్కువైతే, అందుకు అనుగుణంగా ఆ కేటగిరీల నుంచి అదనంగా అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంటుంది.

ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలకు లోబడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి, ఖాళీలను భర్తీ చేస్తుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించిన తరువాత వాటిని తిరస్కరిస్తున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది

# మీ సేవలో అంతా దోపిడీయే

హైదరాబాద్, అక్కడ ఎడాపెడా కులం, ఆదాయ సర్టిఫికెట్లు బహిరంగంగా దొరుకుతాయి. లంచం ఇస్తే చాలు కులం మారిపోతుంది. ముడుపులు చెల్లిస్తే చాలు ఆదాయం తగ్గించి సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువైపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ఎమ్మార్వో ఆఫీసు అక్రమార్కులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. రాంగ్ రూట్ లో సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ భారీ స్కామ్ కు పాల్పడ్డారు. ఎవరికీ అనుమానం రాకుండా ఎస్ టీ పీ ఆపరేటర్-2 పేరుతో లాగిన్ అయి మూడు వేర్వేరు ఫోన్ నెంబర్లతో భారీ ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారు. ఎమ్మార్వో లాగిన్ ఐడీ నుంచి ఆయన సంతకాల వరకూ ఈ టెక్నాలజీని విచ్ఛలవిడిగా వాడుకున్నారు. ఇప్పటిదాకా సుమారు వెయ్యికి పైగా స్థానికేతరులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేశారని సమాచారం. . ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్, ప్రభుత్వ పథకాలకు అడ్డదారిలో సర్టిఫికేట్లు మంజూరు చేయడమే వీరి ప్రత్యేకత. కొంతమంది నిందితులు ఓ గ్యాంగ్ గా ఏర్పడి హైదరాబాద్ లోని పలు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేయిస్తూ అక్రమార్జనలకు పాల్పడుతున్నారు. అర్జీదారులు లేకుండానే సర్టిఫికెట్లు విడుదల చేయడం..సంబంధిత సర్టిఫికెట్లను సీక్రెట్ గా ఇంటికే పంపించడం వంటి వ్యవహారాలు చేస్తున్నారు. ఇందుకు గాను దరఖాస్తుదారులనుంచి అడ్డగోలుగా దండుకున్నారు. సదరు ఈ గ్యాంగ్ కొంత మంది బ్రోకర్లను మీ సేవా సెంటర్ల వద్ద కాపుగాయించి సర్టిఫికెట్లు కావలసిన వారికి ఒక్కో దానికి ఇంత చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ వాల్యూను బట్టి రూ.50 వేల నుంచి 5 లక్షల దాకా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసంది.అయితే ఈ వ్యవహారం అంతా వీఆర్ఏ, డీటీ, ఆర్ ఐ వంటి అధికారుల ప్రమేయం లేకుండానే గుట్టచప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. రెండేళ్లుగా ఈ వ్యవహారాన్ని ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నా పట్టించుకున్న నాధుడే లేడు. ఇప్పటిదాకా వెయ్యికి పైగా సర్టిఫికెట్లు జారీ చేసి భారీగా సొమ్ములు అందిపుచ్చుకున్నట్లు తెలిసింది. ఇక తహశీల్దార్ కు సంబంధించి డిజిటల్ కీ సంతకంతో వందల సంఖ్యలో అనునిత్యం సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ అందినకాడికి సొమ్ము చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా మైనార్టీ కార్యాలయం నుంచి మండల కార్యాలయానికి ఈ అక్రమాలపై




ఆకాశ రామన్న ఉత్తరం రావడంతో స్వయంగా అధికారులు రంగంలోకి దిగారు. భారీ స్కామ్ నిజమేనని గుర్తించారు. దీనితో నిందితుల గుట్టు రట్టయింది. తీగలాగితే డొంక కదిలిన చందంగా రెండేళ్లుగా అడ్డూ అదుపూ లేకుండా నిందితులు జరిపిన స్కామ్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. అయితే ఈ నిందితుల వద్దకు వచ్చిన వారంతా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావడం గమనార్హం. మీ సేవా కేంద్రాలలో కుప్పలుగా అప్లికేషన్లు పడివుండటంతో పరిశీలనకు వచ్చిన ఎమ్మార్వో కార్యాలయ అధికారులు ఒక్కసారిగా ఖంగు తిన్నారు. తమ ప్రమేయం లేకుండానే ఇవన్నీ జరుగుతున్నాయా అని ఉలిక్కిపడ్డ అధికారులు జరిగిన భారీ స్కామ్ పై మంచాల పరిధిలోని పోలీస్ స్టేషన్లో రంగారెడ్డి ఎమ్మార్వో ఫిర్యాదు చేశారు. ఈ భారీ స్కామ్ కు పాల్పడ్డ కంప్యూటర్ ఆపరేటర్ ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సాయంతో ఈ అక్రమాలకు పాల్పడ్డాడని తేలడంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిద్దరిపై 420, 409 సెక్షన్ల కింద కేసులు నమోదుచేశారు పోలీసులు. కాగా వీరి వెనక ఇంకా ఎవరెవరు ఉన్నారో? వారి పాత్ర ఏమిటో కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం ఈ విషయం బయటకు తెలిస్తే తమ ఉద్యోగాలు ఎక్కడ పోతాయో అని భయపడుతున్నట్లు తెలుస్తోంది.రంగారెడ్డి ఎమ్మార్వో పరిధిలోని మీ సేవలో జరిగిన అక్రమాలు మాదిరిగా రాష్ట్రంలో ఇంకా ఎక్కడెక్కడ మీ సేవా సెంటర్లలో ఇలాంటివి జరుగుతున్నాయో అని ఎంక్వైరీ చేస్తున్నారు. లోతుగా వెళితే మరిన్ని మీ సేవ అక్రమాలు బయటకొచ్చే అవకాశం ఉంది.

# అభివృద్ధిలో స్థానిక ప్రజా ప్రతినిధులు పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి: జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జడ్పీ సీఈఓ విజయలక్ష్మి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు 5 సంవత్సరాలు పదవీకాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవి కాలం ముగిసిన సందర్భంగా జడ్పిటిసిలు, ఎంపీపీలను, కో ఆప్షన్ సభ్యులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పుష్ప గుచ్చాలు, శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఐదేళ్ల పదవీకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎన్నో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని వారి సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, జిల్లా అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరగడం సహజమని, ఓటేసి గెలిపించిన ప్రజలకు పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేయాలని జవాబుదారీతనంతో చేసిన అభివృద్ధిని, ప్రజలకు చేసిన సేవలను ప్రజలు ఎల్లకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన ప్రజాప్రతినిధులు రాబోయే రోజుల్లో గొప్ప స్థానాలలో ఉంటారని తెలిపారు.

గ్రామస్థాయిలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయడమే పరమార్థంగా భావించినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు. మీ పదవికాలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందించారని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని, మనసు గెలవాలని అపుడే ప్రజల మదిలో పది కాలాలు పాటు నిలిచిఉంటామని ఆయన పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలోని పలు సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించి అనేక తీర్మానాలు చేయడం జరిగిందని, జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించామని సహకరించిన జడ్పిటిసిలకు, ఎంపీపీలకు, కో ఆప్షన్ సభ్యులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి ఇఈఓ విజయలక్ష్మి, వైస్ చైర్మన్ కల్లం శోభారాణి, అన్ని శాఖల జిల్లా అధికారులు, జడ్పిటిసిలు, ఎంపిపి, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

### ఎమ్మెల్సీ తాత మధు

హైదరాబాద్: అధికారంలోకి వచ్చి 7 నెలలు అవుతున్న తెలంగాణలో పాలన గాడిన పడలేదు. పాలన గాలికి వదిలేసి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి మంత్రులుని ఎమ్మెల్సీ తాత మధు విమర్శించారు. గురువారం అయన తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు.

తాత మధు మాట్లాడుతూ ఇన్ని రోజులు అయిన రైతులకు అందించాల్సిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడం లేదు. వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో కేసీఆర్ పాలనలో జూన్ మాసంలోనే రైతు బంధు ఇచ్చేవాళ్ళు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా 15 వేలు ఇస్తాం అన్నారు .జులై నెల వచ్చిన ఇంకా రైతు భరోసా దిక్కు లేదు.రైతులకు రైతు భరోసా ఇవ్వడానికి విధివిధానాలు అంటూ డిప్యూటీ సిఎం భట్టి ఆధ్వర్యంలో కమిటీ వేశారు. చింతకాని మండలం లో రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశాను అని కూడా చెప్పాడు.నేను కాంగ్రెస్ వ్యక్తిని అని కూడా మరణ వాగ్మూలంలో చెప్పారు. నిన్న కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండారెడ్డి సిగ్గుమాలిన మాటలు మాట్లాడారు ఆయన బీఆర్ఎస్ నేత ఆ పార్టీకి చెందిన వ్యక్తి అని మాట్లాడారు కానీ రైతు ప్రభాకర్ స్వయంగా నేను కాంగ్రెస్ కు ఓటు వేశాను అన్నారు.మరి కోదండారెడ్డి వినిపించడం లేదా. భట్టి విక్రమార్క అనుచరుడు వల్లనే ఇందులో ప్రధాన నిందితుడు. ఆయనను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు. మొదటి నిందితుడు గా ఉన్న భట్టి అనుచరుడ్ని 8 వ నిందితుడు గా ఎలా చేర్చుతారు. ముఖ్యమంత్రి మాత్రం ఉన్నతస్థాయి విచారణ అంటాడు కానీ అతను భట్టి కి చాలా దగ్గర ఆయన ఒక జెడ్పిటిసి భర్త కూడా. రాష్ట్రంలో ఎక్కడ చూసిన రైతుల ఆత్మహత్యలు తప్ప ఇంకోటి లేదని అన్నారు.

ప్రజావాణి కి వెళ్లి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఇప్పుడు రాష్ట్రంలో ఉంది. మహబూబ్ నగర్ లో నిన్న ప్రజావాణి కి వెళ్లి ఆత్మహత్య యత్నం చేసుకుంటే పోలిస్ లు అడ్డుకున్నారు. సచివాలయం ముట్టడికి నిన్న రైతులు వచ్చారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మీరు ఎం చేస్తున్నారు. ప్రధమ ముద్దాయి గా ఉన్న కిషోర్ కేస్ బుక్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. భట్టి విక్రమార్క ను డిమాండ్ చేస్తున్న ప్రభాకర్ రైతు కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి,వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# బీఆర్ఎస్కు మరో భారీ షాక్

### మండలిలో 12కు చేరిన కాంగ్రెస్ బలం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరుగా 'కారు' దిగిపోతున్నారు. హస్తం గూటికి చేరుతున్నారు. అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కాంగ్రెస్ కండువా కప్పుకొన్నారు. దండే విఠల్, భాను ప్రసాద్, బుగ్గారపు దయానంద్, ప్రభాకర్రావు, ఎగ్గే మల్లేశం, బస్వరాజు సారయ్యలు అధికార పార్టీలో చేరారు. వీరంతా గురువారం రాత్రి సీఎం రేవంత్రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఆయన ఢిల్లీ నుంచి రావాల్సిన విమానం ఆలస్యమైంది. అర్ధరాత్రి దాటింది. అప్పటి వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు రేవంత్ నివాసంలోనే ఉన్నారు. ఢిల్లీ నుంచి రాగానే ఆయనతో భేటీ అయ్యారు. ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీల చేరికతో శాసనమండలిలో కాంగ్రెస్ బలం 12కు చేరింది. మండలిలో కూడా ఆధిక్యం కోసం కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది.అందులో భాగంగానే బీఆర్ఎస్ సభ్యులను ఆకర్షిస్తోంది. గతంలో రాజకీయ పునరేకీకరణ అంటూ కేసీఆర్ చూపిన బాటలోనే ఇప్పుడు రేవంత్ కూడా పయనిస్తున్నారు. తన ప్రభుత్వానికి ఢోకా లేకుండా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఆపరేషన్ ఆకర్ష్ శ్రీకారం చుట్టారు. శాసనమండలి లో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా.. 2 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాంగ్రెసకు ప్రస్తుతం ఆరుగురు సభ్యులున్నారు. గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్న ఇద్దరు సభ్యులు కూడా అధికార కాంగ్రెస్ తరఫునే ఉంటారు. మొత్తం 8 మంది అవుతారు. తాజాగా ఆరుగురు చేరడంతో కాంగ్రెస్ బలం 14కు చేరుతుంది. అవసరమైనప్పుడు వామపక్ష టీచర్ ఎమ్మెల్సీ మద్దతు కూడా కాంగ్రె?సకే ఉండే అవకాశం ఉంది. ఇక కాంగ్రె?సకు మరో ఐదారు సీట్లు ఉంటే మెజారిటీ దక్కుతుంది. బీజేపీకి ఇద్దరు సభ్యులు ఉన్నారు.

# కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్.జి-3 ఏరియా జీ.ఎం. ఎన్.సుధాకర రావు

కమాన్ పూర్: సింగరేణి ఆర్.జి-3 ఏరియాలోని ఓ.సి-1 ఉపరితల గని ఒప్పంద ఉద్యోగులకు గుండె పని తీరు మరియు సంబంధిత వ్యాధుల నిర్ధారణకు రామగుండం రీజినల్ సింగరేణి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన "కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంపు" ను గురువారం ఆర్.జి-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ లో పనిచేసే ఒప్పంద కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించేందుకు యాజమాన్యం తాజాగా నిర్ణయం తీసుకొందని, దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యం లో ముందస్తు జాగ్రత్తగా కార్మికులకు వైద్య పరీక్షలు చేసేందుకు ఏర్పాట్లు చేసిందనీ, ఆరోగ్య సంరక్షణపై అవగాహణ కల్పించే దిశగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ, ఇందులో భాగంగా గురువారం నుండి అన్ని గనులలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, వయసుతో సంబంధం లేకుండా చాలా మంది గుండెపోటుతో మరణిస్తున్నారని, మారుతున్న జీవన శైలి, ఆహార అలవాట్లు దీనికి ప్రధాన కారణమని ఆయన అన్నారు. ఇటువంటి స్క్రీనింగ్ క్యాంపుల ద్వారా పరీక్షలు చేయించుకోవడం వల్ల ఏవైనా గుండె సంబంధిత సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి ప్రాణహాని నుండి బయట పడవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని అందరు ఒప్పంద ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపడుతుందని, ఈ స్క్రీనింగ్ క్యాంప్ 4 రోజుల పాటు కొనసాగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఎం.రామచంద్రరెడ్డి, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, మేనేజర్ ఉదయ్ హరిజన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ తో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు

# ఆలయ అధికారులూ... దీన్ని గమనించారా...?

కాళహస్తి: ముక్కంటి (మూడు కళ్లు) క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి రెండు కళ్లున్నా ఒక కంటితో కూడా పని చేయడం లేదు అనేందుకు అనేక ఉదాహరణలున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఆలయంలో అన్నిచోట్ల అందిన కాడికి దోచుకునే కార్యక్రమాలు చాలానే జరిగాయి. అయితే అంతా పారదర్శకమని అటు నాయకులు, ఇటు అధికారులు బుకాయించేవారు. ఆలయానికి సంబంధించిన నాలుగు గోపురాలు వద్ద నాలుగు దుకాణాలను కొందరు ఏర్పాటు చేశారు. అప్పటి ధర్మకర్తల మండలిలోని ఇద్దరు సభ్యులు, ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి వీటిని ఏర్పాటు చేయడం బహిరంగ రహస్యమే. పూజ సామగ్రితో పాటు వివిధ రకాల వస్తువుల అమ్మకాలు జరిగాయి. దేవస్థానం దుకాణంలో లేని వస్తువులు కూడా ఇక్కడ విక్రయించడం విశేషం. అయితే గత పది రోజులుగా దుకాణాలు మూతపడ్డాయి. ముఖ్యంగా భక్తులు రాకపోకలు సాగించే సుపథం మండపంలో ఒక దుకాణాన్ని ఏర్పాటు చేశారు. గత పది రోజులుగా ఈ దుకాణం మూతపడి ఉంది. భక్తులకు ఎంతో ఇబ్బంది కలిగించే ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుకాణం మూతబడినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయంతో వ్యాపారం సాగించేవారు ధర్మకర్తల మండలిలో ఉండకూడదు. అదేవిధంగా ఉద్యోగులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు కూడా ఆలయంలో వ్యాపారాలు చేయకూడదు. అయినా నిబంధనలకు వ్యతిరేకంగా అన్నీ జరిగాయి. అయినా సభ్యుల పైన చర్యలు లేవు. ఉద్యోగిని అధికారులు కనీసం సంజాయిషీ అడగడానికి కూడా తటపటాయించే దుస్థితి. గత నెల ఉద్యోగ విరమణ చేసిన ఈవో నాగేశ్వరరావు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. జులై 1 తేదీ నుంచి తిరుపతి ఆర్ జె సి మూర్తి పూర్తి అదనపు బాధ్యతలతో ఉన్నారు.ఆయన కూడా దీనిపై చర్యలు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి. నిబంధనలకు విరుద్ధంగా ఆలయ ఉద్యోగి ప్రత్యక్షంగా వ్యాపారంలో జోక్యం చేసుకోవడం... కుటుంబ సభ్యుల పేరుతో దుకాణం ఉండడం... అధికారులకు సిబ్బందికి తెలిసినా సమర్థించడం ఎంతవరకు సమంజసమో...? శివయ్య చూడవయ్యా...

# పట్టణ పారిశుద్ధ్యం గణనీయంగా మెరుగుపర్చాలి.

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ప్రతి రోజూ ఉదయం శానిటేషన్ సూపర్వైజర్ ఫీల్డ్ విజిట్ నిర్వహించాలి**

**-డ్రైయినేజీలను రెగ్యులర్ గా క్లీన్ చేయాలి**

**-మంథని పట్టణంలో పారిశుధ్యం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

మంథని: మంథని పట్టణంలో పారిశుధ్య నిర్వహణ గణనీయంగా మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పురపాలక కార్యాలయంలో పట్టణ పారిశుధ్య నిర్వహణపై వార్డు అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మంథని పట్టణంలోని 13 వార్డులలో ఆశించిన స్థాయిలో పారిశుధ్య నిర్వహణ లేదని, రోడ్లపై చెత్త, డ్రైయినేజి లీకేజిలు స్పష్టంగా తెలుస్తున్నాయని అన్నారు. రోడ్లపై నీటి నిల్వలు అధికంగా ఉన్నాయని, దోమల నివారణ చర్యలు కూడా ఆశించిన స్థాయిలో జరగడంలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 15 రోజుల వ్యవధిలో పట్టణ పారిశుద్ధ్యంలో గణనీయమైన మార్పులు రావాలని, ఇకపై ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, శానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంథని పట్టణంలో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిషేధించేలా చూడాలని, రోడ్డుపై ఎక్కడ ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని, డ్రైనేజీ నీటి ప్రవాహం సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ శుభ్రం చేయాలని, పట్టణంలో ఉన్న పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ అంశంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలకు వెనుకాడబోమని, ఆ పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి తో పాటు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-పాఠశాల గ్రౌండ్ లెవెలింగ్ పనులు వేగంగా పూర్తి చేయాలి**

**-ప్రాథమిక విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ**

**-మంథని మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

మంథని: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గద్దలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిట్టుపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ , అంగన్వాడీ కేంద్రం, మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంథనిలోని జిల్లా పరిషత్ (బాలుర)ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ (బాలికల)ఉన్నత పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు వచ్చాయా, పాఠ్యాంశాలు జరుగుతున్నాయా, మధ్యాహ్న భోజనం వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రాథమిక తరగతుల విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలను కలెక్టర్ పరీక్షించారు. విద్యార్థుల కనీస విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, పిల్లలకు తప్పనిసరిగా చదవడం , రాయడం, బేసిక్ మ్యాథ్స్ రావాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి పెండింగ్ ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఏక్లాస్ పూర్ లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నీరు నిల్వ ఉండడం గమనించిన కలెక్టర్ గ్రౌండ్ లెవెలింగ్ పనులు చేపట్టి వెంటనే పూర్తి చేయాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలో సగం నిర్మాణం పూర్తి చేసుకున్న రెండు తరగతి గదుల పెండింగ్ పనుల వివరాలు, ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బిట్టుపల్లి గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ గ్రామంలో గర్భిణులను 100 శాతం ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ చేసి, రెగ్యులర్ పరీక్షలు చేయించుకునేలా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. బిట్టుపల్లి అంగన్వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరా, లైట్లు, ఫ్యాన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.మంథనిలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గతంలో 16 లక్షల అంచనా వ్యయంతో మంజూరు చేసిన స్టేజి, కిచెన్ షెడ్, ఎంట్రెన్స్ కమాన్, కారిడార్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం గద్దలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకునీ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, ఏఈ పంచాయతీ రాజ్ అనుదీప్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జడ్జీల బ్లాక్ మెయిలింగ్...?

హైదరాబాద్, గల్లీ లీడర్ల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రులు, విపక్ష నేతలు, వారి కుటుంబ సభ్యులు, అనుచరులు.. ఇలా స్వపక్షం, విపక్షం.. మీ, మా అనే తేడా లేకుండా అనుమానం వచ్చిన ప్రతి ఒక్కరి ఫోన్‌ను ట్యాప్ చేసేశారు. అయితే ఇప్పుడీ లిస్ట్‌లో న్యాయమూర్తులు, వారి కుటుంబ సభ్యులు కూడా ఉన్నట్టు లేటెస్ట్‌గా తేలింది. న్యాయవ్యవస్థ.. ఇది రాజ్యాంగబద్ధంగా నడిచే ఓ ఇండిపెండెంట్ వ్యవస్థ.. ఇందులో ఎవరి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉండదు.. ఎలాంటి పక్షపాతాలు ఉండవు. కానీ ఇందులో కూడా వేలు పెట్టి వ్యవస్థలను తమకు అనుకూలంగా మార్చుకున్నారు బీఆర్ఎస్ పెద్దలు.. ఇది మేం చెప్పడం లేదు.. పోలీసులు హైకోర్టు ధర్మాసనానికి సమర్పించిన అఫిడవిట్‌లో ఉన్న సంచలన విషయాలు. కేసులను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ఏకంగా కోర్టులను కూడా ప్రభావితం చేశారు. దీనికి ఎగ్జాంపుల్ జస్టిస్ కాజా శరత్, ఆయన భార్య ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. వారిద్దరు మాత్రమే కాదు హైకోర్టు జడ్జిలు, ప్రభుత్వానికి సంబంధించిన కేసులను వాదిస్తున్న న్యాయవాదులను కూడా వదల్లేదు. ఈ వివరాలు చెప్పింది ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏ3గా ఉన్న నాయిని భుజంగరావు చెప్పిన విషయాలు.. అంటే బీఆర్ఎస్‌కు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడిన ప్రతిసారి వారి వ్యక్తిగత విషయాలను తెలుసుకొని.. వారిని బ్లాక్ మెయిల్ చేసి బెదిరించడం.. పరిస్థితులను, వ్యవస్థలను తమకు అనుకూలంగా మలుచుకున్నారని తేలిపోయింది. జడ్జిల కదలికలు, వ్యక్తిగత విషయాలపై ఎప్పటికప్పుడు ఆరా తీశారు. వారి వ్యక్తిగత జీవితంలో ఏదైనా తప్పు జరిగితే దాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలన్నది గత ప్రభుత్వ పెద్ద ఆలోచన అని తేలిపోయింది. అందుకే జడ్జిల కుటుంబ సభ్యుల ఎక్కడి వెళ్తున్నారు? ఎవరిని కలుస్తున్నారు? ఏం మాట్లాడుతున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు రాకూడదనే జడ్జిలను కూడా టార్గెట్ చేశారన్నది అర్థమవుతోంది. ఆర్టీసీ ఉద్యోగుల బంద్, ఇంటర్మీడియట్ విద్యార్థుల ఆత్మహత్యలు బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చాయి. హైకోర్టు కూడా ఈ కేసుల విషయంలో గత ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. ఇలాంటి కేసుల్లో ముందు ముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు వస్తే భవిష్యత్‌లో ప్రజల్లో వ్యతిరేకత పెరిగే అవకాశం ఉంది. అందుకే న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేశారన్నది మనకు అర్థమవుతున్న విషయం.. అంటే ఎక్కడా తమకు వ్యతిరేకత అనేది బయటికి రాకూడదు. ఇదే ఆలోచన కనిపిస్తోంది ఈ ట్యాపింగ్ వ్యవహారం వెనక. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మొదలు పెడితే.. ముఖ్యమైన నేతలు, వారి అనుచరులు, డ్రైవర్లు.. ఆఖరికి గన్‌మెన్లు కూడా ఉన్నారు అందులో.. ఇంతా వీని వీరు ప్రజలకు ఏమైనా పనికొచ్చే పనులు చేశారా? అంటే అదీ లేదు. కమీషన్లు వసూలు చేయడం.. బీఆర్ఎస్ పార్టీకి డోనేషన్లు ఇచ్చేలా చేయడం.. ఇదే సాగింది పదేళ్లపాటు.. ఈ విషయాలన్నీ బయటికి రావడానికి అసలు కారణం ఏంటంటే.. లెటెస్ట్‌గా మీడియాలో ఫోన్ ట్యాపింగ్ కేసులో జడ్జిలు కూడా బాధితులుగా ఉన్నారన్న కథనాలు వచ్చాయి. దీనిని సుమోటోగా తీసుకున్న హైకోర్టు.. కేసు వివరాలన్నింటిని తమకు అందించాలని ఆదేశించింది. దీంతో పోలీసులు అఫిడవిట్ సమర్పించారు. ఇప్పటికే రాజకీయ నేతలు, వ్యాపారవేత్తలు మాత్రమే ఉన్నారనుకున్న ఈ కేసులో.. బాధితులుగా న్యాయవ్యవస్థకు చెందిన వారు కూడా ఉన్నారని తేలింది.

# టీపీఎస్సీ ముట్టడికి యత్నం

హైదరాబాద్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయ ముట్టడికి నిరుద్యోగ ఐకాస పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 30 లక్షల మందితో 'నిరుద్యోగుల మార్చ్' నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రకటించింది. ఈ పిలుపు మేరకు జిల్లాల నుంచి నిరుద్యోగ యువత నగరం బాటపట్టారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. నిరుద్యోగులు మార్చ్‌ను ప్రభుత్వం ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. జిల్లాల నుంచి హైదరాబాద్‌కు నిరుద్యోగులు, విద్యార్థిసంఘాల నాయకులు రాకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, బీజేవైఎం, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను అదుపులోకి తీసుకుంటున్నారు. కొందరు నాయకులను గృహ నిర్బంధంలో ఉంచుతున్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెక్ పాయింట్లు ఏర్పాటుచేసింది. జిల్లాల నుంచి వస్తున్న ప్రతివాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపతున్నారు. హైదరాబాద్‌లో అశోక్‌నగర్, ఉస్మానియా యూనివర్సిటీలు, లైబ్రరీలు, స్టడీ సర్కిళ్లు, స్టడీ రూమ్‌లతోపాటు అనేక ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ నేతలను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధంలో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు అంటున్నారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా వెనుకడుగు వేసేదే లేదంటూ హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ మద్ధతుగా పోస్టులు వెలుస్తున్నాయి. రాష్ట్రంలో గ్రూప్ 2, 3 పోస్టులను పెంచి డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని, గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని, జీవో 46 రద్దుతోపాటు డీఎస్సీని 3 నెలల పాటు వాయిదా వేసి.. అక్టోబర్‌లో 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. వీటితోపాటు నిరుద్యోగ భృతి కింద రూ.4 వేలు ఇవ్వాలని, గురుకుల టీచర్ పోస్టుల భర్తీలో రిలింక్విష్‌మెంట్ విధానం అమలుచేయాని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులు కదం తొక్కుతున్నారు. ప్రతిపక్షాలు, ఇతర వర్గాల సంపూర్ణ మద్దతు.. ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగులు నిత్యం ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేంత వరకు వారి పక్షాన నిలబడి, ఉద్యమానికి బాసటగా నిలుస్తామని ప్రతిపక్షాలు ప్రకటించాయి. ఇప్పటికే నిరుద్యోగుల ఉద్యమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఓయూతోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో కూడా నిరసనలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్, ఫ్యాకల్టీ అశోక్ తమ ఇండ్లలోనే ఆమరణ నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. విద్యార్థి నాయకుల అరెస్టు దుర్మార్గం: కేటీఆర్ విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు చేయడం పట్ల మాజీమంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల శాంతియుత నిరసనపై ప్రభుత్వం నియంతృత్వంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తమ డిమాండ్లు తెలపాలనుకున్న విద్యార్థి నాయకుల అరెస్టు దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులతో రాహుల్ గాంధీ భేటీ ఏర్పాటు చేశారని, కానీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను అణచివేసే ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వం ఈ ఆందోళనలపై స్పందించి వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# తలసాని జంపేనా...?

హైదరాబాద్, ఎర్రవల్లి ఫాం హౌస్ లో బుజ్జగింపుల పరంపర కొనసాగుతునే ఉంది. మధ్యలో మూడు రోజులు బ్రేక్ తీసుకున్న కేసీఆర్ మళ్లీ పార్టీ నేతలను బుజ్జగించడం మొదలుపెట్టారు. గపార్టీ వీడోద్దంటూ ఉన్నటువంటి ఎమ్మెల్యేలను , జడ్పీ చైర్మన్‌లను బతిమలాడుతున్నారు. ఆ క్రమంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనని.. ఈ సారి 15 ఏళ్లు అధికారంలో ఉంటామని వారికి భరోసా ఇస్తుండటం విశేషం. అయితే ఆ మాటల మాంత్రికుడు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. ఎమ్మెల్యేలతో పాటుఇతర నేతలు కారు దిగేందుకు సిద్ధం అవుతున్నారంట. అధికారంలో ఉన్నప్పుడు నియంతలా వ్యవహరించిన మాజీ సీఎం కేసీఆర్‌ను పవర్ పోయాక చోటుచేసుకుంటున్న పరిణామాలు బాగా టెన్షన్ పెడుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఒక పక్క ఆయన హయాంలో జరిగిన అవకతవకలపై విచారణలు.. మరోవైపు వలసపోతున్న నేతలతో పార్టీ ఖాళీ అవుతుండటంతో ఆయన తెగ హైరానా పడిపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా ప్రతినిధులను ప్రగతి భవన్ మెట్లు తొక్కనివ్వని కేసీఆర్.. వారినితానే స్వయంగా ఫోన్లు చేసి ఫాం హౌస్ కు పిలిపించుకొని బతిమిలాడుకుంటున్నారు. 10 రోజుల నుండి పార్టీ ప్రజా ప్రతినిధులను ఫాంహౌస్‌కు పిలిపించుకుంటున్న ఆయన మధ్యలో మూడు రోజులు బ్రేక్ తీసుకుని మళ్లీ ఆ ప్రోగ్రాం షురూ చేశారు. ఇప్పటికే కేసీఆర్ పార్టీ ఎమ్మెల్యేలకు ఫోన్లు చేసి, ఫాంహౌస్‌కు పిలిపించుకుని తెగ బుజ్జగించారు. వారికి కూడా ఫ్యూచర్ మనదేనని భరోసా ఇచ్చారు. ఆయన అలా భరోసా ఇచ్చి అంతలా బతిమిలాడిన ఎమ్మెల్యేలు పార్టీలో కొనసాగుతున్నారా అంటే అదీ లేదు. చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్యను ఇలానే ఫాంహౌస్‌కు పిలిపించుకుని బుజ్జగించారు. మరుసటి రోజే యాదయ్య ఢిల్లి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. యాదయ్య పార్టీ మార్పుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కౌంట్ 39 నుంచి 32కి పడిపోయింది. ఎమ్మెల్యేలను బుజ్జగించిన ఫలితం లేకపోతుండటంతో.. కేసీఆర్ మిగిలిన నాయకులనైనా కాపాడుకోవడానికి తాపత్రయపడుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ జడ్పీ చైర్మన్లను కేసీఆర్ ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు పిలిపించుకుని మీటింగ్ పెట్టారు.. వారిని కుటుంబసమేతంగా ఆహ్వానించి విందు కూడా ఇచ్చారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఈసారి మళ్ళీ అధికారంలోకి వచ్చి.. ఈ సారి 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని వారికి భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. పనిలోపనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్.. నెలన్నర క్రితం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దారుణాతిదారుణంగా ఓడిపోయింది. ఆ విషయం ఎవరికీ తెలియదన్నట్లు.. ఆయన 15 ఏళ్ల అధికారం చెప్తుండటంపై ఫాంహౌస్‌కి వెళ్లి వచ్చిన నేతలే సెటైర్లు విసురుతున్నారు. ఉన్న ఎమ్మెల్యేలను కాపడుకోలేని కేసీఆర్.. అధికారంలోకి వస్తే 15 ఏళ్లు అధికారంలో ఉంటామని చెపుతుండటం హాస్యాస్పదంగా ఉందని పార్టీ నేతలే చిర్రుబుర్రులాడుతున్నారు. ఇప్పటికే 6 గురు ఎమ్మెల్యేలు హస్తం గూటికి వచ్చారు. రానున్న రోజుల్లో మరికొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది. జులై 24 నుండి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనుండటంతో.. ఈ లోపే గ్రేటర్ హైదరాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉండే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పెద్దల నుంచి గ్రీన్ సిగ్నెల్ కూడా తీసుకున్నారంట. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేరిక దాదాపుగా ఖాయమైందంట. మొన్నటి వరకు సైలెంట్ గా ఉన్న మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇప్పుడు అంతే సైలెంట్‌గా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పావులు కదుపుతున్నారంట. అందుకోసం ఇండియా కూటమిలో కీలకంగా ఉన్న అఖిలేష్ యాదవ్ తో మంతనాలు జరుపుతున్నారంట. తలసాని ప్రయత్నాలు ఫలిస్తే.. గ్రేటర్ లో కారు ఖాళీ అవ్వడం ఖాయంగా కనిపిస్తుంది.

# మళ్లీ కూలిన ముత్తారం వంతెన

కరీంనగర్, పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్, భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్ళపల్లి గ్రామాల మధ్య మానేర్ వాగుపై నిర్మిస్తున్న వంతెన మరోసారి కూలింది. వంతెనపై గడ్డర్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన చెక్కలు విరిగిపోయి కిందపడి ముక్కలయ్యాయి. రాత్రిపూట గైడర్లు కూలడంతో ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో తృటిలో పెను ప్రమాదం తప్పింది. గత ఏప్రిల్ 22న అర్ధరాత్రి ఓడేడ్ వైపు పియర్స్ మధ్య ఏర్పాటు చేసిన గైడర్లు కూలిపోయాయి. ప్రస్తుతం గర్మిళ్లపల్లి వైపు నిర్మించిన 17, 18 పియర్స్ మధ్య ఏర్పాటు చేసిన 5 గైడర్లు కూలిపోయాయి. రెండు జిల్లాల మధ్య రాకపోకలకు మానేరు వాగుపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం 49 కోట్లను బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేసింది. 2016 ఆగస్టు నెలలో అప్పటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. అనంతరం 2023 –24 లో మరొక 11 కోట్ల నిధులను ఈ వంతెన నిర్మాణానికి అదనంగా కేటాయించారు. వంతెన నిర్మాణం పూర్తయితే రెండు జిల్లాల మధ్య దూరం తగ్గి రవాణాకు అనువుగా ఉంటుంది. అధికారుల నిర్లక్ష్యం పాలకుల పర్యవేక్షణ లోపానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది రెండు జిల్లాల మధ్య నిర్మించే వంతెన. పనులు ప్రారంభించి 8 ఏళ్లు పూర్తి కావస్తున్నా 50% పనులు కూడా పూర్తి కాలేదు. నాణ్యతా లోపంతో పనులు చేపట్టడంతో గత ఏడాది కురిసిన భారీ వర్షం వరదలకు కొంత కూలింది. తర్వాత గత ఏప్రిల్ మాసంలో గాలి వానకి పిల్లర్లపై ఉన్న గైడర్లు కింద పడిపోయాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కొద్దిగా వాటర్ వస్తుండగా తుప్పు పట్టిన గైడర్లు కిందపడిపోయాయి. బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తికాకముందే కుప్పకూలుతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వంతెన ప్రక్కనే తాత్కాలిక మట్టి రహదారి నిర్మాణం చేసి ఇరువైపులా రాకపోకలు కొనసాగిస్తున్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మానేరు నదిలో నీటి ప్రవాహం పెరిగి రాత్రి సమయంలో రాకపోకలు తగ్గించారు. భారీగా రాకపోకలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయిందని స్థానికులు తెలుపుతున్నారు. నిర్మాణం పూర్తికాకముందే నేలకొరుగుతుండడంతో నాణ్యత లోపం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా బ్రిడ్జి నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని పనులు వేగవంతంగా పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మిషన్ 15పై కాంగ్రెస్ పోస్టుమార్టం

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడానికి కారణాలను విశ్లేషించేందుకు ఏఐసీసీ నియమించిన త్రిసభ్య కమిటీ ఈ నెల 10న రాష్ట్రానికి వస్తున్నది. సీనియర్ నాయకుడు పీజే కురియన్ నేతృత్వంలో రకీబుల్ హుస్సేన్, పర్గత్‌సింగ్ సభ్యులుగా ఉన్న ఈ కమిటీ పీసీసీ నేతలతో పాటు నియోజకవర్గ స్థాయి లీడర్లు, కేడర్‌తోనూ సంప్రదింపులు జరపనున్నది. లోక్‌సభ ఎన్నికల్లో ఏఐసీసీ లక్ష్యంగా పెట్టుకున్న మిషన్–15 ఎందుకు నెరవేరలేదో, ఎనిమిది మంది గెలుపునకు మాత్రమే కాంగ్రెస్ ఎందుకు పరిమితమైందో నిజనిర్ధారణ కమిటీ విశ్లేషించనున్నది. కాంగ్రెస్ వైఫల్యాలపై అధ్యయనం చేసి రిపోర్టు ఇవ్వాలన్న ఏఐసీసీ ఆదేశాల మేరకు ఈ కమిటీ రాష్ట్రంలో పర్యటించనున్నది. కేవలం తెలంగాణకే కాక కర్ణాటక, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు వేర్వేరు కమిటీలను నియమించింది. రాష్ట్ర పర్యటనలో భాగంగా.. కాంగ్రెస్ గెలిచే అవకాశాలున్నప్పటికీ ఓడిపోయిన పార్లమెంటు నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయిలో తిరిగి వివరాలను సేకరించనున్నది. నియోజకవర్గ స్థాయి లీడర్లు, కేడర్‌తో పాటు ఇన్‌చార్జిలుగా ఉన్న నేతలు, బాధ్యులుగా నియమితులైన మంత్రులతోనూ ఈ కమిటీ సమావేశం కానున్నది. లోక్‌సభ ఎన్నికలకు ముందే 37 మందికి నామినేటెడ్ పదవులను ప్రకటించి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని నాయకత్వం స్పష్టంగా చెప్పినా ఎందుకు ఓడిపోవాల్సి వచ్చిందో కూడా ఈ కమిటీ ఆరా తీయనున్నది. మంత్రులు ఎమ్మెల్యేలుగా గెలిచిన అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీకంటే ఎందుకు తక్కువ ఓట్లు వచ్చాయో, అసెంబ్లీ ఎన్నికల్లో పోలైనవాటికంటే ఎందుకు తగ్గాయో కూడా వివరాలను రాబట్టనున్నది. పార్లమెంటు నియోజకవర్గాల్లో మూడు రోజుల పాటు పర్యటించే సందర్భంగా అక్కడి పార్టీ లీడర్లు, కేడర్ నుంచి వచ్చే అభిప్రాయాల ఆధారంగా ఈ కమిటీ ఒక స్పష్టతకు రానున్నది. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సహకరించినవారెవరు, మొక్కుబడిగా వ్యవహరించిందెవరు, అసెంబ్లీలో గెలిచామన్న అతి విశ్వాసంతో అంటీ ముట్టనట్లుగా పరిమితమైందెవరు.. ఇలాంటి వివరాలన్నింటినీ ఈ కమిటీ తెలుసుకోనున్నది. నామినేటెడ్ పోస్టులు దక్కించుకున్న లీడర్లు బాధ్యత తీసుకున్నచోట కాంగ్రెస్‌కు పడిన ఓట్లెన్ని, ఎందుకు తగ్గాయో వారితోనే మాట్లాడి ఆ పోస్టుల్ని వారికే ఉంచడమా?.. లేక మార్పులు చేయడమా?.. అనే అంశాలపైనా ఈ కమిటీ తన అభిప్రాయాన్ని ఏఐసీసీకి ఇచ్చే నివేదికలో పొందుపర్చనున్నది.


# నీతి అయోగ్ కేటాయించిన లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, మండలానికి నీతి ఆయోగ్ కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మహా ముత్తారం మండలాన్ని నీతి ఆయోగ్ అస్పరేషన్ బ్లాక్ గా ప్రకటించిన నేపథ్యంలో మండలంలో సంపూర్ణతా అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ పరిశీలించారు. అనంతరం ఉదయ శ్రీ మహిళా సంగం తయారు చేస్తున్న విద్యార్థులు యూనిఫామ్స్ కుట్టు పనులను పరిశీలించారు. మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంపిడివో కార్యాలయం నుండి కేజీబివి పాఠశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు ద్వారా గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, 30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మధుమేహం, రక్త పరీక్షలు చేయడం, గర్భిణీ స్త్రీలకు అనుబంధ పోషకాహారం నూరు శాతం అండివిధంగా చర్యలు, భూ పరిరక్షణకు భూ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సాయిల్ హెల్త్ కార్డులు జారీ చేయడం, స్వయం సహాయ సంఘాల మహిళలకు నూరు శాతం రివాల్వింగ్ ఫండ్ మంజూరుతో పాటు అనుబంధంగా కేటాయించిన 49 ఇండికేటర్ల లక్ష్యాలను నూటికి నూటికి నూరు శాతం సాధించాలని ఆయన పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలను ఎన్నోవేషన్ కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గర్భిణీలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారం అందిస్తున్నామని ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. మహిళల ఆర్థికాభివృద్ధిలో భాగంగా స్వయం సహాయక సంఘాలు బలోపేతానికి నూటికి నూరు శాతం రివాల్వింగ్ పండు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. మన జిల్లా మన జిల్లా ఓడిఎఫ్ ప్లస్ కావాలని ఆయన పేర్కొన్నారు. మహా ముత్తారం మండలంలో ప్రతి ఇంటి నుంచి తడి పొడి వ్యర్థాలు సేకరణ ప్రక్రియ పక్కాగా జరగాలని, సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డుల్లో వర్మి కంపోస్ట్ చేసి వనమహోత్సవం మొక్కలకు వినియోగించాలని ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యుత్ ఇతర సౌకర్యాలు కల్పనకు ఇతర మరమ్మతు పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మన జిల్లాలోని మహాముత్తారం, పలిమెల మండలాల సమగ్రాభివృద్ధికి నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాకులుగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా 112 జిల్లాలను నీతి ఆయోగ్ యాస్పిరేషనల్ జిల్లాలుగా గుర్తించగా వాటిలో మన జిల్లా ఒకటని, తిరిగి మళ్ళీ రెండు మండలాలు అభివృద్ధికి యాస్పిరేషనల్ బ్లాకులుగా ఎంపిక చేసినట్లు ఆయన అన్నారు. మారుమూల మండలాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆయన పేర్కొన్నారు. జూలై 4 నుండి సెప్టెంబర్ 30వ తేది వరకు దాదాపు మూడు నెలల పాటు జరుగునున్న ఈ ప్రక్రియలో నీతి ఆయోగ్ కేటాయించిన అన్ని అంశాలను కవర్ చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణరావు, మహిళా సంక్షేమ అధికారి అవంతిక, డి ఆర్ డి ఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గంగుల మౌనం,,, ఎందుకో...



కరీంనగర్, మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఎప్పుడూ దూకుడుగా ఉంటారు. స్వపక్షం అయినా, విపక్షం అయినా హడావిడి చేస్తుంటారు. కానీ బీఆర్ఎస్ అధికారం దిగిపోయాక గంగుల సైలెంట్ అయ్యారు. బీఅర్ఎస్ ఇచ్చిన నిరసన కార్యక్రమాలలో కూడా దూరంగా ఉంటున్నారు. పార్టీ అధికారిక కార్యక్రమంలో పాల్గోన్నా అంత దూకుడుగా కనిపించడం లేదు. మరి గంగుల కమలాకర్ మనసులో ఏముంది. అయన ఎలాంటి స్టెప్పుతో ముందుకు వెళ్తారనే చర్చ జోరుగా సాగుతుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ బలమైన నేత, బీసీ వర్గాల్లో మంచి పట్టున్న నేత, ఇప్పటి వరకూ ఓటమి చెందకుండా వరుసగావిజయం సాధిస్తున్నారు. అంతే కాకుండా బీఅర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్?కు అత్యంత సన్నిహితుడు. ఈ పదేళ్ళలో ప్రభుత్వంలో, పార్టీలో అన్నీ తానై నడిపించారు. 2009లో టిడిపి విజయం సాధించిన తరువాత 2014 ఎన్నికల కంటే ముందు బీఅర్ఎస్?లో చేరారు. 2014, 2018, 2023?లో మొత్తం నాలుగుసార్లు కరీంనగర్ నుండి విజయం సాధించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలో బీఅర్ఎస్ ఓడిన తరువాత కమలాకర్ సైలెంట్ అయ్యారు. పూర్తిగా హడవుడి తగ్గించారు. పార్లమెంటు ఎన్నికల్లో కుడా అంత దూకుడు ప్రదర్శించలేదు. నియోజకవర్గంలోని చేపట్టిన ఏ కార్యక్రమాల్లో పాల్గోనడం లేదు. ఒకవేళ కరీంనగగర్?లో ఉన్నప్పటికీ ఇంటికే పరిమితం అవుతున్నారు. ఎప్పుడూ మీడియాలో యాక్టివ్?గా కనబడే కమలాకర్ ఇప్పుడు మీడియాకి దూరంగా ఉంటున్నారు. బిఅర్ఎస్?లో ఉన్నప్పటికీ పార్టీ నేతలతో చురుగ్గా కలిసి చర్చించడం లేదు. ఈ విషయాన్ని కార్యకర్తలు కూడా చర్చించుకుంటున్నారు. అయితే కమలాకర్ మనసులో ఏముందో ఎవరికి అర్థం కావటం లేదు. సీఎం రేవంత్ రెడ్డి.. కమలాకర్ గతంలో టిడిపిలో కలిసి పనిచేశారు. వీరిద్దరి మధ్య మంచి రిలేషన్ ఉంది. ప్రభుత్వం పైన కూడా ఎలాంటి విమర్శలు చేయడం లేదు ఎమ్మెల్యే కమలాకర్. ఎప్పుడూ దూకుడుగా ఉండే కమలాకర్ ఇప్పుడు మౌనానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీ మార్పు పైనా ఇప్పటికే తన అనుచరులకి సంకేతాలు ఇచ్చారని కొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే తాను పార్టీలోనే ఉంటానని, బిఅర్ఎస్?ను వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే కరీంనగర్ జిల్లాలోని కొందరు బీఅర్ఎస్ కార్పోరేటర్లు ముఖ్య నేతలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జిల్లాలో వివిధ సమస్యలపైన బీఅర్ఎస్ ఘాటుగా విమర్శలు చేస్తుంటే.. మాజీ మంత్రి మాత్రం సైలెంట్ అయిపోయారు.

# మాకో పదవంటున్న వరంగల్ నేతలు

వరంగల్, తెలంగాణ క్యాబినెట్ విస్తరణ జరగనున్న క్రమంలో పలువురు నేతలు మంత్రి పదవిపై ఆశలు పెట్టుకుని ఉన్నారు. అయితే పదవి ఎవరికి దక్కుతుందో తెలియదు గానీ జిల్లాలవారీగా సీనియర్లు, కొత్తగా బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు మంత్రి పదవి వస్తుందని ఎదురుచూస్తున్నారు. ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్ళడంతో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తుంది. దీంతో నేతల్లో టెన్షన్ నెలకొంది. రాష్ట్ర మంత్రి పదవుల కోసం నేతలు పోటీ పడుతున్నారు. సీనియర్లు, జూనియర్లతోపాటు బీఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలు మంత్రి పదవి తమకు దక్కుతుందని ధీమాగా ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఢిల్లీ పెద్దల వద్ద నేతలు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఇప్పటికే 12 మంది మంత్రులు అన్నారు. మంత్రి వర్గంలోకి కొత్తవారిని తీసుకోవడంతో పాటు మంత్రిగా కొనసాగుతున్న వారిలో మార్పులు ఉండవచ్చనే ప్రచారం జరుగుతుంది. దీంతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి పోటీ పెరిగింది. ఆయా జిల్లాల నుంచి మంత్రులుగా ఉన్న ఇతర నేతలు మంత్రి పదవి కోసం ప్రయత్నాల్లో బిజీగా ఉన్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కన్ఫామ్ కావడంతో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇద్దరు నేతలు పోటీ పడుతున్నారు. ఒకరు కాంగ్రెస్ లో సీనియర్ గా ఉన్న దొంతి మాధవరెడ్డి, మరొకరు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నేత కడియం శ్రీహరి ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కడియం శ్రీహరి గులాబీ పార్టీలో చేరే సమయంలోనే కూతురుకు వరంగల్ ఎంపీ సీటు, కడియంకు మంత్రి పదవి ఇవ్వాలనే ఒప్పందంతోనే పార్టీలో చేరినట్లు తాజాగా ప్రచారం జరుగుతోంది. కడియం కూతురు కావ్యకు టిక్కెట్ ఇచ్చారు. ఇక కడియం శ్రీహరి కి మంత్రి పదవి రావడమే మిగిలి ఉంది. పార్టీలో చేరే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన హామీ ప్రకారం శ్రీహరి మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కడియం శ్రీహరి కూతురు, వరంగల్ ఎంపి కడియం కావ్యతో కలిసి ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిశారు. జిల్లాలోని సీనియర్ నేత దొంతి మాధవరెడ్డి నర్సంపేట ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నేత ఆయన. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా నియోజకవర్గంలో టచ్ లో ఉంటారు. 2014 ఎన్నికల్లో మాధవ రెడ్డిని కాదని ఇతరులకు ఇవ్వడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసి విజయం సాధించారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు తప్ప అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ లోకి వెళ్లలేదు. ముక్కుసూటి నేతగా పేరున్న మాధవరెడ్డి కూడా మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాధవ రెడ్డికి సన్నిహిత సంబంధాలు లేవు. ప్రచారంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం వస్తా అని చెప్పినా నియోజకవర్గంలోకి ఏ నాయకుడు ప్రచారానికి రావద్దని తేల్చి చెప్పారు. నాలుగు రోజుల కిందట రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనకు వచ్చినా.. మాధవరెడ్డి సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారు. అయితే ఢిల్లీ పెద్దలతో మాధవరెడ్డికి మంచి సంబంధాలు ఉన్నట్లు పార్టీలో వినిపిస్తోంది. ఆ కోణంలోనే తన పేరు సీల్డ్ కవర్లో వస్తుందని మాధవరెడ్డి చెబుతున్నట్టు ప్రచారం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇద్దరు నేతలు మంత్రి పదవి కోసం పోటీపడుతున్నారు. కానీ జిల్లాలో ఇప్పటికే ఇద్దరు మహిళ నేతలు మంత్రులుగా కొనసాగుతున్నారు. ఒకరు సీతక్క... మరొకరు కొండా సురేఖ. ఈ ఇద్దరిలో ఒకరు మంత్రి పదవి కోల్పోతే తప్పా.. మాధవరెడ్డి లేక కడియం శ్రీహరికి మంత్రి అవకాశాలు ఉండవు. సీతక్క హోమ్ మినిస్టర్ అయ్యే అవకాశం ఉందని మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. దీంతో సీతక్క పదవికి గండం లేదు. మరో మంత్రి కొండా సురేఖ పార్టీలో సీనియర్ నేతగా ఫైర్ బ్రాండ్ గా కొనసాగుతున్నారు. ఆమెను సైతం కేబినెట్ నుండి తొలగించే ఛాన్స్ లేదు. కొండా సురేఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా నేతలతో వైరుధ్యాన్ని కొనసాగిస్తున్నట్లు పార్టీలో వినిపిస్తోంది. ఒకవేళ కొండా సురేఖకు మంత్రి పదవి గండం ఉంటే మరొకరికి ఛాన్స్ ఇస్తారా.. లేక జిల్లా నుంచి మూడో నేతకు మంత్రి పదవి దక్కుతుందా అని ఆసక్తి నెలకొంది.

# నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

**-రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

పెద్దపల్లి : వన మహోత్సవం కార్యక్రమం క్రింద జిల్లాలో నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కల పెంపకం, సంరక్షణలో నాణ్యత పెరగాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.

బుధవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మునిసిపల్ చైర్ పర్సన్ మమతా రెడ్డి లతో కలిసి మొక్కలు నాటి వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత , మొక్కల పెంపకం, పచ్చదనం ప్రాముఖ్యత విద్యార్థి దశ నుంచే పిల్లలకు తెలియాలనే ఉద్దేశ్యంతో కళాశాల వద్ద వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని అధికారులు జవాబుదారీతనంతో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం చాలా మంచి ఆలోచన అని, దీనివల్ల అనేక లాభాలు ఉంటాయని తెలిపారు. ఆలోచన బాగా ఉన్న ఆచరణ సరిగ్గా లేకపోతే ఆశించిన ఫలితాలు దక్కవని, పటిష్ట కార్యాచరణతో వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మొక్కలను నాటడంలో పెద్ద లక్ష్యాలను ఏర్పాటు చేసుకోకుండా, తక్కువ మొక్కలు నాటినప్పటికీ వాటిని వంద శాతం సంరక్షించాలని అన్నారు. ఇంటింటికి పంపిణీ చేసే మొక్కలు, రోడ్డుపై నాటే మొక్కల లెక్కలు పక్కాగా ఉండాలని అన్నారు. పెద్దపల్లి, గోదావరిఖని ప్రాంతాల్లో అవసరమైన మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ప్రభుత్వం నాటుతున్న మొక్కలు, ఇండ్లకు పంపిణీ చేస్తున్న మొక్కల ఆడిట్ నిర్వహించాలని అన్నారు. మొక్కల పంపిణీ పూర్తి చేసిన తర్వాత రెగ్యులర్ గా ఇంటింటికి సర్వే నిర్వహిస్తూ ఆ మొక్కల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన పూల మొక్కలు, ఇతర మొక్కలు కుండీలలో పెంచే విధంగా అందించే అవకాశాలు పరిశీలించాలని మంత్రి అధికారులకు సూచించారు. మన జిల్లాలో ఉన్న ఎన్.టి.పి.సి., ఆర్.ఎఫ్.సి.ఎల్., సింగరేణి, కేశోరాం సిమెంట్, రైస్ మిల్లులు, మొదలగు పరిశ్రమలు వాటి పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి సంరక్షించేలా చూడాలని అన్నారు. పచ్చదనం పెంచేందుకు చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని, రాజకీయాలకతీతంగా అందర్నీ కలుపుకొని పనిచేయాలని, ఆర్ అండ్ బీ శాఖ ప్రణాళికలు దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరు వైపులా కొంచెం స్థలం విడిచిపెట్టి మొక్కల పెంపకం చేపట్టాలని మంత్రి సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం చెట్లను నరికి వేయకుండా ట్రాన్స్ ప్లాంట్ చేసే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని మంత్రి సూచించారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను ఇంటింటికి తిరిగి వివరించి ప్రజలకు అవగాహనకల్పించాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.

ఈ సమావేశంలో ఏ.సి.పి. క్రిష్ణ, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, డి.ఆర్.డి.ఓ. రవీందర్, జెడ్పీ సి.ఈ.ఓ. నరేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జెడ్పిటిసి రామ్మూర్తి, మున్సిపల్ కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అల్జీమర్స్ కు జాగ్రత్తగా ఉండండి ఇలా

## - డాక్టర్ లిల్లీ మేరి

సిద్దిపేట: అల్జీమర్స్ కు జాగ్రత్తగా ఉండాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి సూచించారు. మాజీ కేంద్రమంత్రి జార్జ్ ఫెర్నాండేజ్, మాజీ ఐఏఎస్ అధికారి చాలా కాలం పాటు ప్రజలకు సేవలు అందించిన జన్నత్ హుస్సేన్ లాంటివారు ఆల్జీమర్స్ తో బాధపడ్డారు. ఇటీవల కాలంలో ఇలా ఆల్జీమర్స్ భారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. మనిషి జ్ఞాపకాలను మాయం చేసి, మెదడు పనితీరును దారుణంగా దెబ్బతీసే వ్యాధి ఇది. ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న అధ్యయనాల ప్రకారం ఒక శాతం కేసులో మాత్రమే ఆల్జీమర్స్ జన్యుపరంగా సంక్రమిస్తుంది. మిగిలిన 99 శాతం కేసుల్లో మెదడులో వచ్చిన మార్పుల వల్ల ఈ వ్యాధి వస్తుంది. అయితే ఆల్జీమర్స్ ఒక్కసారిగా వచ్చి మీద పడిపోదు. క్రమేపీ మెదడు పనితీరు దెబ్బ తింటూ ఉంటుంది. ఈ క్రమంలో కనిపించే లక్షణాలను చాలా మంది పట్టించుకోరు. వృద్ధాప్యం వల్ల వచ్చే మతిమరుపు అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. బీపీ, మెదడు వాపు వ్యాధి వంటివి వచ్చినప్పుడు సరైన చికిత్స తీసుకోకపోతే వారికి వృద్ధాప్యంలో ఆల్జీమర్స్ ముప్పు ఉంటుందని లిల్లీ మేరి పేర్కొన్నారు. తగ్గటానికి మందులు అందుబాటులో లేవని, మేనేజ్ చేయడానికి మాత్రమే మందులు ఉపయోగిస్తారని డాక్టర్ లిల్లీ మేరి వివరించారు.

**అల్జీమర్స్ అంటే?**

మనిషి అంటే.. వట్టి శరీరమే కాదు. అనుభవాలు, మేదస్సు, జ్ఞాపకాల సమాహారం. రకరకాల కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని రాడ్ తేలి విస్తృత అనుభవాన్ని సంపాదించిన ఒక మనిషి. ఆ అనుభవాలను జ్ఞాపకాలను పూర్తిగా మర్చిపోతే! భార్యా పిల్లలను సైతం గుర్తుపట్టలేనంతగా అయిపోతే! సంత పేరు.. ఉండే ఊరు.. చిరునామా.. అన్ని ఆ మెదడు లోంచి కాళీ అయిపోతే? ఆ పరిస్థితిని వైద్య పరిభాషలో ఆల్జీమర్స్ అంటారు. వయసు పెరిగే కొద్దీ కొందరికి మతిమరుపు రావటం సహజమే. అలాంటివారికి వారు మర్చిపోయిన విషయాన్ని గుర్తు చేస్తే వెంటనే గుర్తొస్తుంది. అల్జీమర్స్ బాధితుల మతిమరుపు అలా కాదు. వారికి ఏదైనా విషయం గుర్తు చేసినా.. మరో నిమిషమే మళ్లీ మర్చిపోతారు. ఒకే విషయాన్ని పదే పదే మాట్లాడతారు. ఒకే ప్రశ్న పదేపదే వేస్తారు. దీనికి కారణం వారి మెదడు సామర్థ్యం క్రమేపి సన్నగిల్లిపోతుండటమే. ఆల్జీమర్స్ బాధితుల జ్ఞాపక శక్తి నానాటికి తగ్గిపోతుంది. ఆలోచించే సామర్థ్యం నశిస్తుంది. 1906లో జర్మనీకి చెందిన డాక్టర్ అలో ఈజ్ అల్జీమర్స్ అనే వైద్యుడు ఈ వ్యాధిని తొలిసారి గుర్తించారు. అసాధారణ మతిమరుపు, భాషా సమస్యలు అనూహ్య ప్రవర్తనతో బాధపడుతున్న ఒక మహిళ చనిపోయాక ఆమె మెదడుపై పరిశోధన చేశారు. ఆమె మెదడులో అమిలాయిడ్ ప్లేక్స్ ను, నాడులను కప్పివేసినట్లుగా ఉన్న ఫైబర్లను, నాడుల మధ్య అనుసంధానం లేకపోవడాన్ని గుర్తించారు. ఇవే ఆమె సమస్యకు కారణమని గుర్తించారు. అందుకే ఈ వ్యాధికి ఆయన పేరు పెట్టారు అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు.

**లక్షణాలు ఇవి**

జ్ఞాపకశక్తి నశిస్తుంది. కానీ... బాగా పాత ఘటనలు జ్ఞాపకాలు మాత్రం గుర్తుంటాయి. మాటల్లో తేడా, తడబాటు వస్తాయి. అనర్గళంగా మాట్లాడలేరు. ఒక పదానికి బదులు మరో పదం వాడతారు. ఇప్పుడే జరిగిన ఘటనలను వెంటనే మర్చిపోతారు. బయటకు వెళ్లిన సమయంలో ఇంటిదారి మరచి మరో మార్గంలో వెళ్తారు. ఏకాగ్రత లోపిస్తుంది. తెలియకుండా మూత్ర విసర్జన అయిపోతుంది.

**బీపీతో జరభద్రం**

కొందరికి బీపీ ఎక్కువగా ఉంటుంది. అది మనుషుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఎక్కువ కాలం సరైన చికిత్స చేయించుకోకపోతే.. మెదడులోని రసాయనాల కూర్పులో మార్పులతో అల్జీమర్స్ వచ్చే అవకాశం ఉంది.

**నిర్ధారణ ఇలా**

ఎమ్మారై, పెట్ స్కానింగ్ ద్వారా దీనిని గుర్తిస్తారు. రక్త పరీక్షలు చేసి కూడా నిర్ధారిస్తారు.

**మెదడుకు పదును.. కంటికి నిద్ర..**

బోర్డు గేములు ఆడటం, సుడోకు, పజిల్స్ వంటి వాటిని పూర్తి చేయడం ద్వారా మెదడును చురుకుగా ఉంచుకోవాలి. దీని వల్ల జ్ఞాపక శక్తికి సంబంధించిన నరాలు నిర్వీర్యం కాకుండా ఉంటాయి. ఇష్టమైన పుస్తకాలు చదవాలి. మానసికంగా, శారీరకంగా చురుగ్గా ఉండాలి. మద్యం పొగ తాగటం మానేయాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. విటమిన్ బి-12 ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. క్యారెట్లు, ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవాలి. రాత్రి సమయంలో తప్పనిసరిగా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. వ్యాయామం, ధ్యానం, యోగా వంటి నిత్యం చేయాలి. ఉదయం పూట వాకింగ్ చేయడం మంచిది. కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా గడపాలి . బీపీ, షుగర్, థైరాయిడ్ బి-12 లోపం వంటి సమస్యలు ఉంటే వారిని నియంత్రణలో పెట్టుకోవాలి అని డాక్టర్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

**పండ్లు, ఒమేగా-3 ఫ్యా టి యాసిడ్స్**

పండ్లు ఎక్కువగా తినే వారికి అల్జీమర్స్ ముప్పు తక్కువ అని అమెరికాలో ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో తేలింది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా తీసుకుంటే అల్జీమర్స్ వచ్చే అవకాశాలు తక్కువ ఉంటాయని నిపుణులు అభిప్రాయం. చేపలు, తృణధాన్యాలు తరచుగా తీసుకుంటే మంచిది అని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లిల్లీ మేరి తెలిపారు.

# 66 సెల్ ఫోన్ల రికవరీ

సిద్దిపేట: గత కొన్ని రోజుల నుండి పడిపోయిన దొంగలించబడిన 66 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అనురాధ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. సెల్ ఫోన్ ఎక్కడైనా పడిపోయిన, ఎవ్వరైనా దొంగలించకపోయినా వెంటనే సీఈఐఆర్, డాటా నమోదు చేయాలి ఫోన్ రికవరీ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 20-ఏప్రిల్- 2023 నుండి 920 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. ఫోన్ దొరికిన బాధితులు మీ బంధువులలో, మీ గ్రామాలలో మీ స్నేహితులలో ఎవరిదైనా ఫోన్ దొంగతనం జరిగిన ఎక్కడైనా పడిపోయిన వెంటనే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలి అనే విషయం పై వారందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. వరకు జిల్లాలో సీఈఐఆర్ పోర్టల్ 2560 మంది సెల్ఫోన్ పోయినట్లు నమోదు చేసుకున్నారు. అందులో నుండి 920 సెల్ ఫోన్లు రికవరీ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది. మిగతా ఫోన్లు కూడా త్వరలో ట్రేస్ ఔట్ చేసి సంబంధిత బాధితులకు అప్పగించడం జరుగుతుంది. సెల్ఫోన్ పోయిందా.. అయితే టెన్షన్ పడకండి. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని సిద్దిపేట పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రస్తుత రోజుల్లో చిన్నవాళ్ల నుంచి వృద్ధుల వరకు ప్రతిఒక్కరి జీవితంలో సెల్ఫోన్ ఒక భాగమైపోయింది. ఒక్కోసారి ఫోన్ కనిపించకపోయినా. ఎక్కడైనా పోగొట్టుకున్నా. ఎవరైనా దొంగిలించినా ఆ బాధ వర్ణనాతీతం. ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం ఒక వెబ్ సైటను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదే సీఈఐఆర్, సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్, సెల్ఫోన్ పోయిన వెంటనే సీఈఐఆర్ వెబ్సైట్ లో పూర్తి వివరాలు నమోదు చేస్తే వీలైనంత తొందరగా దొరికే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కమిషనర్ తెలిపారు.

సీఈఐఆర్ లో ఎలా నమోదు చేసుకోవాలి.

కేంద్ర టెలికాం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఈ సీఈఐఆర్ అనే పోర్టల్ ద్వారా సెల్ఫోన్ పోయినా, దొంగతనానికి గురైనా వెతికి పట్టుకునేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. సెల్ఫోన్ పోయిన వ్యక్తి ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్ లో ముందుగా ఫిర్యాదు చేయాలి, లేదా మీసేవ కేంద్రానికి వెళ్లి లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని అనే వెబ్సైట్లో లాగిన్ కావాలి. అందులో రిక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్ , స్టోలెన్ అనే లింకై క్లిక్ చేసి, సెల్ఫోన్ నెంబర్, ఐఎంఈఐ నెంబర్, కంపెనీ పేరు, మోడల్, కొన్న బిల్లు అప్లోడ్ చేయాలి. దీంతో పాటు ఏరోజు, ఎక్కడ పోయింది. రాష్ట్రం, జిల్లా, పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరిగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు

, ఈమెయిల్ ఐడీ, ఓటీపీ కోసం మరో సెల్ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా. పూర్తయిన తరువాత ఒక ఐడీ నెంబర్ వస్తుంది. తద్వారా సంబంధిత ఐడీ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. ఏ కంపెనీ మొబైల్ అయినా సీఈఐఆర్ విధానం 24 గంటల్లోపు ఫోన్ పని చేయకుండా చేస్తుంది. సెల్ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి అక్ ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేసి. ఐడీ నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

సీఈఐఆర్ వెబ్సైట్ పై అవగాహన కార్యక్రమాలు

సీఈఐఆర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్, గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కోసం: సెల్ఫోన్ వాడుతున్న ప్రతి ఒక్కరికీ సీఐఈఆర్ గురించి తెలిసేలా పోలీస్ స్టేషన్లో, సర్కిల్ పరిధిలో, డివిజన్ పరిధిలో బ్లూ కోర్ట్స్, పెట్రో కార్ సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని. సెల్ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించి సీఈ ఐఆర్ అప్లికేషనన్ను సద్వినియోగం చేసుకోవాలని, ఫోను పెద్దదైన చిన్నదైనా అందులో ఉన్న డాటా చాలా ముఖ్యమని ఇప్పుడు ఆన్లైన్ ట్రాన్జక్షన్స్ ప్రతి ఒక్కరు కూడా సెల్ఫోన్ ద్వారానే చేయడం జరుగుతుందన్నారు. ఫోన్ ఎక్కడ పడిపోయినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సీఈఐఆర్ పోర్టల్ లో డాటా ఎంట్రీ చేసుకోవాలని కమిషనర్ ప్రజలకు సూచించారు.

పోయిన ఫోను మళ్లీ దొరకదు అనుకున్న ఫోను, పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్ రెడ్డి, ఐటీ కోర్ సిబ్బంది స్వప్న, శ్రీకాంత్, రమేష్, మల్లేశం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటాలి- సంరక్షణ చేయాలి

హుస్నాబాద్: పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లి పేరు మీద ప్రతి ఒక్కరు ఒక మొక్కలు నాటాలని దేశ ప్రధానమంత్రి చెప్పారు. మీరు కూడా మీకు ఇష్టమైన వారి పేరు మీద మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలి. మాస్కు, ఆక్సిజన్ ఎప్పటికీ పెట్టుకునే రోజులు రాకూడదంటే మన తక్షణ కర్తవ్యం వాతావరణ సమతుల్యాన్ని కాపాడుకోవడం కోసం మొక్కలను నాటి సంరక్షించు కోవడమే. సమాజంలో భావి భారత పౌరులుగా పాఠశాల స్థాయి నుండి ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనాలి. అన్ని ఈవెంట్ల లో విద్యార్థులు గెలిచిన ఓడిన పాల్గొనాలి. నాకెందుకులే అని కాకుండా నేను నేర్చుకోవాలి అనే పోరాట పటిమ ప్రదర్శించాలి. పోరాటపటిమ ఉన్నవాళ్లే చరిత్రలో నిలుస్తారు జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటుటకు ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో హుస్నాబాద్ నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండేలా వన మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలి. ప్రభుత్వం మోడల్ స్కూల్ అందరిదీ.. తర్వాత జనరేషన్ విద్యార్థులకు మంచిగా అందించేలా ప్రస్తుత విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి. పాఠశాలలో అవసరమైన అన్ని వసతులను సమకూరుస్తాము. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన వాతావరణాన్ని క్లీన్ గా మరియు గ్రీన్ గా ఉంచుకోవాలంటే మొక్కలను నాటి పెద్ద చేయడం ఒకటే మార్గం. గ్రీనరీ ని పెంచుటకు ప్రతి ఒక్క విద్యార్థి ఒక మొక్కను నాటి దాన్ని సురక్షితంగా సంరక్షించాలి. గెలుపు, ఓటములు సాధారణం ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అన్ని రకాల కాంపిటేషన్లలో పాల్గొనాలి. తద్వారా జీవితంలో ఏ విషయంలోనైనా కాన్ఫిడెన్స్ పెరుగుద్ది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, జిల్లా అటవీశాఖ అధికారి శ్రీనివాస్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మా గోడు పట్టించుకోండి

**భద్రాచలం విలీన గ్రామాల నేతలు**

హైదరాబాద్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఏపీలో విలీనమైన గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని స్థానిక నేతలు, ప్రజలు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ మేరకు భద్రాచలం విలీన గ్రామాల నేతలు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎటపాక, గుండాల, పురుషోత్తమ పట్నం, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలోనే విలీనం చేయాలని వారు మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 6వ తేదీన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ నేపథ్యంలో విలీన ప్రతిపాదనను వారి ముందు పెట్టాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానని, మరోసారి సీఎం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. స్థానిక సమస్యలపై మంత్రికి విలీన గ్రామాల ప్రజలు వివరించారు. భద్రాచలం,చర్ల ప్రధాన రహదారిలో ఆంధ్రప్రదేశ్ పరిధిలోని ఎటపాక ఆర్ అండ్ బీ రోడ్డు దుస్థితిని ఆయనకు వివరిం చారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని, ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి ఏపీ ఆర్ అండ్ బీ సీఈతో ఫోన్‌లో మాట్లాడారు. మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని అధికారిని కోరారు. విలీన గ్రామాల రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చూడాలని మంత్రిని నేతలు కోరగా.. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి సూచించారు.

# ఉద్యోగులు సమయానికి రాకుంటే చర్యలే

**మంత్రి తుమ్మల వార్నింగ్**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖల పనితీరుపై మంత్రులు ప్రత్యేక దృష్టి ఉన్నట్లు తెలుస్తుంది. వివిధ శాఖల్లో తనిఖీలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో చాలా మంది ఉద్యోగులు సమయానికి రాకపోవడంపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన వ్యవసాయశాఖ మంత్రికి ఖాళీ కుర్చీలు దర్శనం ఇచ్చాయి. నిర్దేశిత సమయానికి కొంతమంది ఉద్యోగులు మాత్రమే హాజరవ్వటంతో అసహనం వ్యక్తం చేశారు. నేటి నుండి అందరు ఉద్యోగులు సమయానికి హాజరవ్వలని ఆదేశాలు జారీ చేశారు. లేదంటే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అలాగే కార్యాలయంలో ఉద్యోగుల హాజరుపై నివేదిక ఇవ్వాలని ఉన్నతా ధికారులను మంత్రి ఆదేశిం చారు. ఇక నుంచి ఆకస్మిక తనిఖీ లు నిర్వహిస్తామని మంత్రి తుమ్మల హెచ్చరించారు. సమయ పాలన లేకుండా ఉద్యోగులు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాగే జరిగితే ఉద్యోగులపై చర్యలు తప్పవని మండిపడ్డారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**